

# 18 సంవత్సరాలు నిండిన వారందరినీ ఓటరుగా నమోదు చేయాలి

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయా దేవి**


2 లో..

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 6 సోమవారం అమె నల్గొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నల్గొండ, సూర్యాపేట జిల్లాలో

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 07, జనవరి 2025 16 పేజీలు









# భర్తీ ఎప్పుడో?

## ఖాళీగా అంగన్‌వాడీ టీచర్ పోస్టులు

- -కేంద్రాల్లో టీచర్‌లు, ఆయాల కొరత
- -ఇంచార్జ్ ఆయాలతో కేంద్రాల నిర్వహణ
- -గాడి తప్పుతున్న ప్రభుత్వ లక్ష్యం

2 లో..

**భువనగిరి, ప్రభాతవార్త :** జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్, ఆయా పోస్టులు యేండ్ల తరబడి నుంచి భర్తీకు నోచుకోకుండా పోయాయి. ఫలితంగా ఐసీడీఎస్ కేంద్రాల పరిధిలోని బాలింతలు, గర్భిణీ స్త్రీలు, పిల్లలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. జిల్లాలో అనేక కేంద్రాల్లో ఆయా టీచర్ పోస్టులు ఖాళీగా ఉండడంతో పక్కగ్రామాల్లోని ఐసీడీఎస్ ఆయాలతో కేంద్రాలను నిర్వహించాల్సిన దుస్థితి నెలకొన్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 4 ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 901 కేంద్రాలు ఉండగా, వాటి పరిధిలో కేవలం 843 మంది టీచర్‌లు మాత్రమే విధులు నిర్వహిస్తుండడంతో 58 పోస్టులు యేండ్ల తరబడి నుంచి ఖాళీగానే దర్శనమిస్తున్నాయి. అదే కేంద్రాల్లో 901 మంది ఆయాలు విధులు నిర్వహించాల్సి ఉండగా కేవలం 647 మంది మాత్రమే విధులు నిర్వహిస్తుండడంతో 254 మంది ఆయా పోస్టులు ఖాళీగా ఉండడంతో ఐసీడీఎస్ కేంద్రాల నిర్వహణ అస్తవ్యస్తంగా కొనసాగుతుంది.

వాస్తవంగా కొన్ని ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో టీచర్లు, ఆయాలు యేండ్ల తరబడి నుంచి ఖాళీలు ఏర్పడి భర్తీకు నోచుకోకుండా పోవడంతో ఇంచార్జ్ ఆయాలను పక్కగ్రామాల్లోని కేంద్రాల నిర్వహకులు వచ్చి బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారాన్ని సరఫరా చేయాల్సిన దుస్థితి కేంద్రాల్లో నెలకొన్నా ఖాళీలు మాత్రం భర్తీకు నోచుకోవడం లేదు. ప్రధానంగా మోత్కూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో ఆయాలు, టీచర్లు ఖాళీలు ఏర్పడి యేండ్ల తరబడి నెట్టుకొస్తున్న

# ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్టుకు నీరు తరలింపు

- 4న ఆమోదించిన రాష్ట్ర మంత్రివర్గం
- ప్రాజెక్టుకు నీటిని ఎక్కడి నుంచి తీసుకురావాలో స్పష్టంగా ప్రకటించిన ప్రభుత్వం
- ఇందుకోసం రూ. 1800 కోట్లు వ్యయం అవుతుందని అంచనా
- ప్రభుత్వ నిర్ణయంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైతుల కళ్ళల్లో ఆనందం

2 లో..



# ఎమ్మెల్సీ ఎన్నికలపై.. ఫోకస్

## ఓటర్ల తుది జాబితా విడుదల

- 77 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు
- వసతుల కల్పనకు చర్యలు
- కొనసాగుతున్న ఓటర్ల నమోదు
- మార్చిలో ముగియనున్న పదవీకాలం
- ఏప్రిల్‌లో ఎన్నికలు జరిగే అవకాశం

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)** వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలపై యంత్రాంగం దృష్టి సారించింది. ఈ సంవత్సరం మార్చితో ప్రస్తుతం ఉన్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి పదవీకాలం ముగియనుంది. ఏప్రిల్ మాసంలో ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉండడంతో అధికార యంత్రాంగం చర్యలు తీసుకుంటుంది. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా 77 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నారు. విద్యుత్తు, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు ఏర్పాటు తదితర సౌకర్యాల కల్పనకు చర్యలు చేపట్టారు. ఒక్కొక్క పోలింగ్ కేంద్రంలో ఎక్కువగా వెయ్యి మంది తక్కువగా 500 మంది ఓటర్లు ఉండేలా అధికారులు నిర్ణయించారు. ఈ మేరకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

సూర్యాపేట జిల్లాలో 23 మండలాలు ఉండగా మండలానికి ఒక పోలింగ్ కేంద్రం చొప్పున 23 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. నల్లగొండ జిల్లాలో 33 మండలాలు ఉండగా 37 పోలింగ్ కేంద్రాలను

2 లో..







# అంగన్‌వాడీ కేంద్రాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

**-అకస్మికంగా అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ**

**-స్త్రీ శిశు సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనిత**

2 లో..

మిర్యాలగూడ, జనవరి 6 ప్రభాతవార్త

ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని లబ్దిదారులకు సకాలంలో అందజేసేందుకు అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలని స్త్రీశిశు సంక్షేమశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అనిత రామచంద్రన్ అదేశించారు. సోమవారం నల్లగొండ జిల్లా

# ఎమ్మెల్సీ ఎన్నికలపై ఫోకస్

(మొదటి పేజీ తరువాయి..)

ఏర్పాటు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 17 మండలాలకు 17 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఓటర్ల తుది జాబితాను కూడా విడుదల చేశారు. అయినప్పటికీ ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతుంది. ఎమ్మెల్సీ ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించేంతవరకు ఓటర్ల నమోదు కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఓటర్ల సంఖ్య మరింత పెరిగితే పోలింగ్ కేంద్రాలను కూడా పెంచుతారు. ఆ దిశలో అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుత విడుదల చేసిన తుది ఓటర్ల జాబితా ప్రకారం సూర్యాపేట జిల్లాలో 2,637 ఉపాధ్యాయ ఓటర్లు, నల్గొండ జిల్లాలో 4483 మంది ఓటర్లు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 921 మంది ఓటర్లు నమోదయ్యారు. ఓటర్ల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ఇంకా ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతుంది. ఉపాధ్యాయులు ఎన్నికను ప్రతిష్టాత్మకంగా తీసుకోనున్నారు. ఇప్పటికే ఎన్నికలు ఏప్రిల్ లో జరుగుతాయని ఆలోచనతో ఉపాధ్యాయ సంఘాల నుంచి పోటీ చేసే అభ్యర్థులు ప్రచారం కొనసాగిస్తున్నారు. ఉపాధ్యాయులను కలుస్తున్నారు. ఎక్కడ శుభకార్యాలు ఉన్న హాజరవుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే వారు ఇప్పటి నుంచే ప్రణాళికబద్ధంగా, వ్యూహాత్మకంగా ముందుకు సాగుతున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే ఉపాధ్యాయులు మేనిఫెస్టోను సిద్ధం చేసుకుంటున్నారు. తమను గెలిపిస్తే పరిష్కరించే సమస్యలకు సంబంధించి అంశాలను మేనిఫెస్టోలోపొందిస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లో ఏప్రిల్ లో ఎన్నికలు జరగనున్నందున అందుకు అనుగుణంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఏప్రిల్ 23 విద్యాసంస్థలకు చివరి పని దినం. ఆ తర్వాత వేసవి సెలవులు ఉంటాయి. ఈలోపే పోటీ చేసేవారు తమ వంతు ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఒక్కొక్క అభ్యర్థి తమ సంఘాల విధానాలకు అనుగుణంగా మేనిఫెస్టో తయారు చేస్తున్నారు. దీర్ఘకాలంగా ఉపాధ్యాయ సమస్యలు పెండింగ్లో ఉన్నాయి. అనేకసార్లు ఉద్యమాలు చేపట్టినప్పటికీ ప్రభుత్వాలు స్పందించలేదు. ఎమ్మెల్సీ ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఇదే అదునుగా తీసుకొని ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేసే వారికే ఓటు వేసే విధంగా ఉపాధ్యాయులు ఆలోచన చేస్తున్నారు. సమస్యలు తీర్చే వారికే మొదటి ప్రాధాన్యత ఇచ్చేందుకు ఉపాధ్యాయులు నిర్ణయించుకుంటున్నారు. ఇక వరుస ఎన్నికలు జరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిబ్రవరిలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆ తర్వాత మండల పరిషత్, జిల్లా పరిషత్ అనంతరం ఎమ్మెల్సీ ఉపాధ్యాయ ఎన్నిక జరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. ఇక వరుస ఎన్నికలతో అధికార యంత్రాంగము, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు బిజీ కానున్నారు.

## లింకురోడ్ల నిర్మాణంతో చౌటుప్పల్ మరింత అభివృద్ధి : మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు

**చౌటుప్పల్, జనవరి 6 ప్రభాతవార్త**

లింకురోడ్ల నిర్మాణంతోనే చౌటుప్పల్ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి చెందుంతుందని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో పట్టణంలోని మార్కండేయ దేవాలయం నుంచి తాళ్లసంగారం క్రాస్ రోడ్డు వద్ద వలిగొండ రోడ్డును కలుపుతూ నూతనంగా నిర్మిస్తున్న బిటి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ రోడ్డు నిర్మాణంతో తాళ్లసింగారం, లింగారెడ్డిగూడెం, లింగోజిగూడెం, అంకిరెడ్డిగూడెం, పంతంగి గ్రామాల వరకు ప్రధాన లింకు రోడ్డుగా నిలుస్తుందన్నారు. 50 ఏళ్ల నుంచి ప్రజల చిరకాల కోరిక నేడు నెరవేరిందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొడిగె అరుణ బాలక్రిష్ణ, నాయకులు సుర్వి నర్సింహా, ముత్యాల భూపాల్‌రెడ్డి, గోశిక రవి, నర్సింహా, సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి మహ్మద్ చాంద్‌పాషా, దేప రాజు, కర్నాటి శ్రీశైలం, ముత్యాల హన్మంతరెడ్డి, చెరుకు లింగస్వామి, సతీష్ తదితరులున్నారు.

## గాంధీ పార్కు అభివృద్ధి పనుల పరిశీలన

**చౌటుప్పల్, జనవరి 6 ప్రభాతవార్త**

చౌటుప్పల్ పట్టణంలోని గాంధీ పార్కులో గాంధీ గ్లోబుల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు సందర్శించి సమీక్షించారు. గాంధీ పార్కులో గాంధీజి విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చేపట్టిన పనులను వేగవంతంగా చేపట్టాలని సూచించారు. మంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని తలపించేలా విధంగా పార్కును అన్ని రంగాల్లో అభివృద్ధి కానుందన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ గ్లోబుల్ ట్రస్టు మండల అధ్యక్షురాలు వెన్‌రెడ్డి సంధ్య, తాడూరి పరమేష్, విగ్రహాల కన్వీనర్ ప్రభాకర్‌రావు, ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కెవిబి.కృష్ణారావు, యానాల ప్రభాకర్‌రెడ్డి, ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల తదితరులున్నారు.

## ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్టుకు నీరు తరలింపు

**ప్రభుత్వ నిర్ణయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే బాలునాయక్**

**దేవరకొండ, జనవరి 06, ప్రభాతవార్త:**

ఎక్కడి నుంచి నీరు వస్తుందో స్పష్టత లేకపోవడంతో ఇంతకాలం డిండి ప్రాజెక్ట్ నిర్లక్ష్యానికి గురైంది. కానీ ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాకతో మోక్షం లభించినట్లు అయింది. ప్రాజెక్టుకు నీటిని ఎక్కడి నుంచి తీసుకురావాలో ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్టులోకి నీళ్లను తరలించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్టుకు నీళ్లను తరలించే అలైన్ మెంట్ పనులకు రూ. 1800 కోట్ల అంచనా వ్యయంతో నీటి పారుదల శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసి ఈ నెల 4న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదించిన విషయం తెలిసిందే . ప్రభుత్వ నిర్ణయంతో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న రైతుల కళ్ళల్లో ఆనందం వ్యక్తం అవుతుంది.



పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్టుకు నీటిని తీసుకురావడానికి రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించిన నేపథ్యంలో సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని హైదరాబాదులో ఆయన నివాసంలో నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డితో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. డిండి ప్రాజెక్టులోకి త్వరగా నీటిని విడుదల చేస్తే దేవరకొండ నియోజకవర్గం సస్యశ్యామలం అవుతుందని రైతుల కష్టాలు తీరినట్లే అని సోమవారం ఒక ప్రకటన ద్వారా ఎమ్మెల్యే తమ సంతోషాన్ని వెలిబుచ్చారు.

## అంగన్‌వాడీ కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

మిర్యాలగూడ పట్టణంలోని ఇస్లాంపురం, సుభాష్‌నగర్-2, అంగన్ండా కేంద్రాల్లో అకస్మికంగా తనిఖీ చేశారు. సెంటర్లలో ఫ్రీస్కూల్ కిట్, స్టోర్‌బుక్స్‌ను, మ్యానువల్, టీచర్స్ యూప్‌లోని హాజరు తీరును పరిశీలించారు. చిన్నారులతో యాప్‌లోని అదే విధంగా ప్రభుత్వం పంపిణీ చేసిన బియ్యం, పాలు, నూనె, పప్పు, బాలామృతం, మురుకులు, పప్పుదినసులను పరిశీలించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాలను సిడిపిఓలు, సూపర్‌వైజర్లు నిత్యం తనిఖీ చేస్తూ అంగన్‌వాడీ సెంటర్లను సక్రమంగా నడిచేలా చూడాలన్నారు. అమె వెంట మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్, జిల్లా సంక్షేమాధికారిణి కే.కృష్ణవేణి, తహశీల్ధార్ హరిబాబు, మిర్యాలగూడ అర్బన్ సిడిపిఓ అర్.మమత, అంగన్‌వాడి టీచర్లు నజీమాబేగం, బ్లాక్ కో-అర్డినేటర్ కవిత, అంగన్‌వాడీ టీచర్ చిన్నమ్మ, అయా తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి

**చౌటుప్పల్, జనవరి 6 ప్రభాతవార్త**

ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరు సంపూర్ణ అవగాహణ కలిగి ఉండాలని ట్రాఫిక్ ఎస్ఐ యాదయ్య అన్నారు. స్థానిక ట్రినిటీ పాఠశాతలలో 10వ తరగతి విద్యార్థులకు సోమవారం ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. మైనర్లు మోటార్ సైకిల్స్ నడపవద్దన్నారు. ట్రాఫిక్ సిగ్నల్‌ను విధిగా పాటించాలన్నారు. రాంగ్ రూట్లల్లో డ్రైవింగ్ చేయరాదని, ఈ విషయాలను ప్రతి తల్లిదండ్రులకు తెలియపర్చాలన్నారు. ఇక నుంచి జన్మదినాలకు చిన్నారులకు తల్లిదండ్రులు నూతన వస్త్రాలు తెస్తే తిరిగి తల్లిదండ్రులకు హెల్మెంట్ కొని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎఎస్ఐ వై.రాంరెడ్డి, హెచ్‌సి డి.జైపాల్‌రెడ్డి, కానిస్టేబుల్ వెంకటేశం, ట్రినిటీ పాఠశాల చైర్మన్ కెవిబి.కృష్ణారావు, ప్రిన్సిపల్ డా॥ఉజ్జిని మంజుల, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## భర్తీ ఎప్పుడో ..?

(మొదటి పేజీ తరువాయి..)

వీటిని భర్తీ చేయడానికి సంబంధిత అధికారులు నోటిఫికేషన్ ఇవ్వలేకపోతుండడంతో ప్రభుత్వ లక్ష్యం గాడి తప్పుడుతున్నట్లు అవుతుంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 4 ఐసీడీఎస్ ప్రాజెక్టులు ఉండగా అందులో ఆలేరు, ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 219 టీచర్ మంది టీచర్లు విధులు నిర్వహించాల్సి ఉండగా ప్రస్తుతం 212 మంది మాత్రమే విధులు నిర్వహిస్తుండడంతో మరో 7 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇదే ప్రాజెక్టు పరిధిలో 219 మంది ఆయాలుగా విధులు నిర్వహించాల్సి ఉండగా ప్రస్తుతం 165 మంది మాత్రమే విధులు నిర్వహిస్తుండడంతో 54 ఆయా పోస్టులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. భువనగిరి ప్రాజెక్టు పరిధిలో 267 మంది టీచర్లు విధులు నిర్వహించాల్సి ఉండగా, ప్రస్తుతం 263 మంది కొనసాగుతుండగా 4 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ ప్రాజెక్టు పరిధిలో 267 మంది ఆయాలు విధులు నిర్వహించాల్సి ఉండగా ప్రస్తుతం 220 మంది కొనసాగుతుండగా, 47 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మోత్కూరు ప్రాజెక్టు పరిధిలో 136 మంది టీచర్లు విధులు నిర్వహించాల్సి ఉండగా ప్రస్తుతం 104 మంది మాత్రమే కొనసాగుతుండడంతో 32 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇదే ప్రాజెక్టు పరిధిలో 136 మంది ఆయాలు విధులు నిర్వహించాల్సి ఉండగా ప్రస్తుతం 76 మంది కొనసాగుతుండగా .. 60 మంది ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రామన్నపేట ప్రాజెక్టు పరిధిలో 279 మంది టీచర్లు విధులు నిర్వహించాల్సి ఉండగా ప్రస్తుతం 264 మంది కొనసాగుతుండగా 12 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇదే ప్రాజెక్టు పరిధిలో 279 మంది ఆయాలు విధులు నిర్వహించాల్సి ఉండగా కేవలం 186 మంది మాత్రమే విధులు నిర్వహిస్తుండడంతో 93 ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. యేండ్ల తరబడి నుంచి సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉండి సమస్యలు వెంటాడుతున్నా అటు పాలకులు, ఇటు అధికార యంత్రాంగం భర్తీ చేయడానికి నోటిఫికేషన్‌లు ఇవ్వకపోతుండడంతో కేంద్రాల నిర్వహణ ఆగమ్యగోచరంగా తయారైంది. ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని నిరుపేద ప్రజానీకానికి ఐసీడీఎస్ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అందించాలనే బృహత్కర లక్ష్యంతో కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా సిబ్బంది కొరతతో పౌష్టికాహారం సరుకులు పక్కదారి పడుతున్న సంఘటనలు సైతం జిల్లాలో అనేకం చోటుచేసుకుంటున్నాయి. సిబ్బంది కొరతతో సంబంధిత అధికారులు సైతం కేంద్రాల నిర్వహణపై అజమాయిషి చేయలేకపోతున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. టీచర్‌లు, ఆయాలు ఖాళీగా ఉన్న కేంద్రాల్లో పక్క గ్రామాల నుంచి వచ్చి కేంద్రాల్లో ఇంచార్జ్ టీచర్ బాధ్యతలు నిర్వహిస్తున్న ఆయాలు ఎప్పుడు వచ్చి ఎప్పుడు పోతారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొనడంతో జిల్లా పరిధిలోని కొన్ని ఐసీడీఎస్ కేంద్రాల్లో గర్భిణీ స్త్రీలు, బాలింతలు పౌష్టికాహారం కోసం నిరీక్షణలు చేస్తున్న సంఘటనలు సైతం లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు ఐసీడీఎస్ కేంద్రాల్లో యేండ్ల తరబడి నుంచి భర్తీకు నోచుకోని ఖాళీలను భర్తీ చేసేలా నోటిఫికేషన్‌లను ఏ మేరకు జారీ చేస్తారో వేచి చూడాల్సిందే.

## 18 సంవత్సరాలు నిండిన వారందరినీ ఓటరుగా నమోదు చేయాలి

(మొదటి పేజీ తరువాయి..)

ఓటరు నమోదు అధికారులతో ఓటరు జాబితా లో ఈపి, జెండర్ రేషియోలు, తుది ఓటరు జాబితా ప్రచురణ పై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు సోమవారం అన్ని పోలింగ్ కేంద్రాలు, తహసిల్దార్ కార్యాలయాలు, ఆర్డిఓ కార్యాలయాలు, అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, ఓటర్లు వారి పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించు కోవచ్చని ఆమె తెలిపారు.ఒకవేళ ఓటరు జాబితాలో ఎవరి పేరైన లేనట్లయితే తిరిగి ఓటరు గా నమోదు చేసుకోవచ్చని, అంతేకాక 18 సంవత్సరాలు పూర్తయి ఓటరు నమోదుకు అర్హత కలిగి ఉండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఓటరు నమోదు అధికారులు మరోసారి ఓటరు జాబితాలో చనిపోయిన వారి పేర్లు పరిశీలించి తొలగించాలని, 18 సంవత్సరాలు నిండిన వారిని ఓటరు గా నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా ఓటరు జాబితాలో జెండర్ రేషియో, ఈపి రేషియోలను రాష్ట్ర సరాసరి తో సరిపోల్చి చూసారు. కాగా నల్గొండ జిల్లాలోని అన్ని నియోజక వర్గాలలో కలిపి మొత్తం 15 లక్షల 6236 మంది ఓటర్లు ఉండగా, అందులో 7 లక్షల 42,559 మంది పురుష ఓటర్లు, 7 లక్ష ల 63,550 మంది మహిళా ఓటర్లు ,127 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు .అలాగే 543 మంది సర్వీస్ ఓటర్లు ఉండగా, అందులో 518 మంది పురుష ఓటర్లు, 25 మంది మహిళ సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు అధికారులు ఓటరు జాబితా పరిశీలకురాలుకి వివరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఓటరు జాబితా పరిశీలకురాలు,రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయాదేవికి కలెక్టర్ కార్యాలయం వద్ద పూల మొక్కను అంద చేసి స్వాగతం పలికారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల ఓటరు నమోదు అధికారులు ఆర్డీవోలు హాజరయ్యారు.

# గుండెపోటుతో యువతి మృతి



*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 6 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని 10వ వార్డుకు చెందిన చికాకోళ్ల సాత్విక (19) గుండెపోటుతో మృతి చెందింది. ఆమె తండ్రి చికాకోళ్ల శ్రీనివాసచారి తెలిపిన వివరాల ప్రకారం సాతి ్వక హైద్రాబాద్‌లోని నిజాం కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతూ జ్వరం వచ్చి నీరసంగా ఉండటంతో హుజూర్‌నగర్‌కు శనివారం వచ్చి నట్లు తెలిపారు. ఆమెను పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆస ్పత్రిలో చేర్పించి వైద్యం చేయించగా ఫలితం లేకపోవడంతో డాక్టర్ల సూచనల మేరకు హైద్రాబాద్‌కు తరలించ డం జరిగిందని తెలిపారు. అక్కడి డాక్టర్లు ఆమెకు వైద్యం చేసి షుగర్ లెవల్ 700కు పెరిగినట్లు తెలిపారని దీనివల్ల తన కూతూరు హార్ట్, కిడ్నీలపై ప్రభావం పడిం దని ఈ క్రమంలో తన కూతురు సాత్వికకు అకస్మాత్తుగా గుండె పోటు రావడంతో చనిపోయినట్లు తెలిపారు. కాగా చిన్న వయసులోనే డీగ్రీ చదువుతున్న కూతురు మంచి చదువులు చదివి ఉన్న తస్థానానికి ఎదుగుతుందని భావించిన తల్లిదండ్రులు అకస్మాత్తుగా ఆరోగ్యం క్షీణించి సాత్విక మృతి చెందటంతో వారు గుండెలవిసేలా రోదించారు. స్థానిక కౌన్సిలర్ గుండా ఫణికుమారి రాంరెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరం ావు,ధూళిపాల శ్రీనివాస్,దుగ్గి బ్రహ్మం,అమర్‌నాథ్‌రె డ్డి,బాచిమంచి చంద్రం,పశ్య కోటిరెడ్డి, అరవిందరెడ్డి,తాటి శేఖర్‌రెడ్డి,ప్రైవేట్ ఉపాధ్యాయుల సంఘం నాయకులు నాగరాజు ,ప్రైవేట్ టీచర్లు,స్థానికులు,కుటుంబ సభ్యు లను ఓదార్చి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు.

# కాంగ్రెస్ తోనే రైతు సంక్షేమం సాధ్యం

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 6:*

రైతు సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ అన్నారు సోమవారం హాలియాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూతెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా కింద ప్రతీ ఎకరానికి ఎలాంటి షరతులు లేకుండా 12000 రూపాయలు, అదేవిదంగా భూమిలేని వ్యవసాయ కూలి కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా నెలకు వెయ్యి చొప్పున ఏడాదికి 12,000 రూపాయలు అందజేస్తుందని అన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచ్చుకొని అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందేవిదంగా పనిచేస్తుందని, అదేవిదంగా రైతులకు ఋణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో హాలియా మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అనుముల మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ కాకునూరి నారాయణ గౌడ్, హాలియా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వెంపటి శ్రీనివాస్, మాజీ యూత్ కాంగ్రెస్ జిల్లా



అధ్యక్షుడు గౌని రాజా రమేష్ యాదవ్, కౌన్సిలర్ ప్రసాద్ నాయక్, మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మజహార్ మొహినుద్దీన్, మాజీ సర్పంచ్ జూపల్లి శీను,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు భానుచందర్ రెడ్డి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నెర్మటి వెంకట్ రెడ్డి, మాజీ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నకిరేకంటి సైదులు మాదిగ, మాజీ ఉప సర్పంచ్ పాంపాటి శ్రీనివాస్ అలుగుల రమణారెడ్డి, మన్నూరు రామచందర్ కోట నాగిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరసింహా, నామని సుధాకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు ఎడవెల్లి రంజిత్, రాంరెడ్డి,సత్యనారాయణ రెడ్డి, జనార్దన్, అశోక్,శ్రీనివాసులు, గార్లపాటి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# తారకరామా కాంప్లెక్స్ ఓనర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక

*హాలియా, ప్రభాతవార్త, జనవరి 6:*



హాలియా మున్సిపాలిటీ లోనీ శ్రీ తారకరామా కమర్షియల్ కాంప్లెక్స్ ఓనర్స్ అసోసియేషన్ కమిటీని సోమవారం నిర్వహించిన సమావేశంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా రావిరాల నరసయ్య, మంచుకొండ వెంకటేశ్వర్లు, అధ్యక్షులుగా బచ్చు సతీష్, ఉపాధ్యక్షులుగా బూడిద గోవిందు, సముద్రాల అరవింద్, గౌరవ సలహాదారులుగా కొండూరు వెంకటేశ్వర్లు, ముజ్జ మాలాద్రి, ప్రధాన కార్యదర్శిగా వర్కల రఘు, జాయింట్ సెక్రటరీగా దేవరశెట్టి శ్రీనివాస్, గార్లపాటి మహేష్, కోశాధికారిగా చిలకల కాశయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఉప్పల శ్రీనివాస్, యాద దేవలోకం, కార్యవర్గ సభ్యులుగా గుమ్మిడి శివ, కేస శేఖర్, నీల మనోహర్, ఊర రమేష్, పున్న జగన్నాథములను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ కాంప్లెక్స్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# సబ్సిడీపై పెసర విత్తనాల పంపిణీ

*హాలియా, ప్రభాతవార్త,*

జనవరి 6: అనుముల మండలానికి ఎన్ ఎఫ్ ఎస్ ఎమ్ పథకం ద్వారా రెండు క్వింటాళ్ల పెసర విత్తనాలు ప్రాథమిక సహకార సంఘం అనుముల యందు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి సరిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెసర పంటకు విత్తనాలు కావలసిన రైతులు నాలుగు కిలోల బ్యాగుకు 100 రూపాయలు సబ్సిడీ పోను రైతు వాటా కింద 492 రూపాయలు చెల్లించి తీసుకోవాలన్నారు. ఎస్ఆర్ విత్తనాలు కావాల్సిన రైతులు ఆధార కార్డు పట్టా పాస్ బుక్ జిరాక్స్ లను తీసుకువచ్చి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని పేర్కొన్నారు.

# మహిళ అదృశ్యం

*నిడమనూరు ప్రభాతవార్త జనవరి6*

నిడమనూరు మండలం తుమ్మడం గ్రామానికి చెందిన జోగునూరు మానజూస/్ణ సురేష్ వయస్సు 22 సంవత్సరాలు మానసకు నాలుగు సంవత్సరాల కిందట ప్రేమ వివాహము జరిగింది తుమ్మడం గ్రామంలోనే కాపురం చేస్తున్నారు కొద్ది రోజుల నుంచి చిన్నపాటి గొడవలు జరుగుతున్నాయి సోమవారం ఉదయం సుమారు 5.30 గంటల సమయంలో మానస ఇంట్లో కనిపించకపోవడంతో ఆమె గురించి చుట్టుపక్కల వారికి, తెలిసిన వారి బంధువులకువాకబ్ చేసిన కూడా ఆమె అడ్రస్ లేదు ఆమె ఫోను స్విచ్ ఆఫ్ అయినది. సుమారు 4.7ఫీట్లు ఎత్తు, బక్క పల్చగా ఎరుపు రంగులో ఉన్నది. ఎరుపు రంగు గలిగిన పంజాబీ డ్రెస్ లో తెలుపు రంగు కలిగిన పాయింట్ ధరించింది. మానస తల్లి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లుఎస్. ఐ గోపాల్ రావు తెలిపారు.

# బీబీనగర్ I కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

*బీబీనగర్ జనవరి 6, ప్రభాతవార్త:*

దివ్యాంగులకు కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టె లో ఇచ్చిన వాగ్దానం నిలబెట్టుకోవాలని తెలంగాణ వికలాంగుల హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కనక బోయిన నాగరాజు ముదిరాజ్ కోరారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఆయన స్థానిక ఎన్నికల్లో ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో వికలాంగులకు ప్రాతినిధ్యం హామీ ఇచ్చినట్లు తెలిపారు. రాజస్థాన్, చత్తీస్గడ్ రాష్ట్రాల్లో సవరణ చట్టాల ప్రకారం స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కల్పించుటకు సంపూర్ణ సమ్మతి కలిగి ఉన్నందున జాతీయ వికలాంగుల సమాజం కాంగ్రెస్ పార్టీకి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు చెప్పారు. రాష్ట్రం ప్రభుత్వం దేశంలోనే చారిత్రాత్మక నిర్ణయం తీసుకొని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలువాలని అన్నారు.

# పి ఆర్ టి యు ఆధ్వర్యంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

*రామన్నపేట, జనవరి 6 ప్రభాతవార్త*

పి ఆర్ టి యు మండల శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్ ను సోమవారం ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణలో సంఘం మండల అధ్యక్షులు కైరాజు లింగాచారి, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రహీం రాష్ట్ర అసోసియేటర్ అధ్యక్షులు రాజన్ బాబు జిల్లా సమన్వయ కమిటీ చైర్మన్ ఉపేందర్ సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి విజయకుమార్ సురేష్ శ్రీనివాసరావు ఆనంద్ అబ్దుల్ ఖయ్యూం లింగస్వామి రవి శోభారాణి స్వర్ణలత గోపాల్ రెడ్డి నజీబ్ సైదులు రఘురాం రెడ్డి లో ఆవిష్కరించారు.

## నేరాలు-దారుణాలు

# బైకునుండి I, లక్ష 83 వేలు చోరీ

*తిరుమలగిరి జనవరి 6 ప్రభాతవార్త.*



తిరుమలగిరి మున్సిపాలిటీ తెలంగాణ చౌరస్తాలో నాగారం మండలం ఫణిగిరి గ్రామానికి చెందిన తాటిపల్లి శ్రీనివాస్ అనే వ్యక్తి సోవ ు వారం నాడు నాగారం బ్యాంకు నుండి 1,83,000 రూపాయలను తీసుకొని తిరుమలగిరి కి వచ్చి జిరాక్స్ సెంటర్లో జిరాక్స్ తీసుకొని ఇదే క్రమంలో కిరాణం షాపుకు వెళ్లి సామాన్లు తీసుకొని వెళ్లారు అనంతరం పత్తి మిల్లు కాడ డిక్కీ ఓపెన్ చేసి చూడడంతో డిక్కీలో ఉన్న నగదు మాయమైనట్లు తెలిపారు. ఇదే విషయాన్ని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు వారు తెలిపారు. ఈ విషయంపై నాగారం సీఐ రఘువీర్ రెడ్డి షాప్ లో వద్ద దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయంపై స్థానికులు తిరుమ లగిరి తెలంగాణ చౌరస్తాలో సీసీ కెమెరాలు లేకపోవడం వల్ల ఇలాంటి సంఘ ుటనలు జరిగినప్పుడు సమాచారం తెలుసుకునే అవకాశం లేకుండా పోయిందని స్థానికులలో చర్చించుకుంటున్నారు. గతంలో 16 లక్షల హెచ్చించి సీసీ కెమెరాలు ఏర్పాటుచేసిన నేడు అవి నిరూపయంగా ఉండడం వలన దొంగతనాలకు మంచి అవకాశం గా భావించిన దొంగలు తెలంగాణ చౌరస్తాలో దొంగతనాలకు మంచి అదునుగా మార్చుకొని దొంగతనాలు చేస్తున్నారని ఇక్కడ ప్రజలు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తిరుమలగిరి తెలంగాణ చౌరస్తాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి అవి పనిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఇక్కడ ప్రజలు కోరుతున్నారు

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు

*చింతపల్లి,జనవరి6,ప్రభాతవార్త:*



చింతపల్లి మండలం దేవులతండా గ్రామ శివారు హైద్రాబాద్-నాగార్జున సాగర్ హైవేపై సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. చింతపల్లి ఎస్ఐ యాదయ్య తెలిపిన వివరాల ప్రకారం హైద్రాబాద్-నాగార్జున సాగర్ హైవే దేవులతండా గ్రామ శివారు మూలమలుపువద్ద కుర్మేడు గ్రామంవైపు వెళుతున్న ఆటోను ఎదురుగా వస్తున్న ఐ10 కారు అతివేగంగా ఢీ కొట్టడంతో ఆటో డ్రైవర్ వురే శివ,ఆటోలో ప్రయాణిస్తున్న బైకాని నరసింహా,బైకాని శివలకు గాయాలు అయ్యాయని తెలిపారు.వీరంతా మాడ్గులపల్లి మండలం అందుగుల గ్రామస్తులని తెలిపారు.క్షతగాత్రులను అత్యవసర చికిత్స నిమిత్తం మాల్ పట్టణంలోని ఆసుపత్రికి తరలించినట్లు,ఆటో డ్రైవర్ బాబాయి వురే కృష్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

# గ్యాస్ సిలిండర్ పేలి చికెన్ సెంటర్ షెడ్డు దగ్ధం

*చిట్యాల రూరల్ (ఉరుమడ్ల), జనవరి 06, ప్రభాతవార్త :*

ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలి చికెన్ సెంటర్ షెడ్డు దగ్ధమైంది. ఈ ఘటన చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. గ్రామంలోని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఇంటి సమీపంలోని అదే గ్రామానికి చెందిన ఊడుగు పాండు గత కొన్నేళ్లుగా ఓ షెడ్డులో చికెన్ సెంటర్ నడుపుతున్నాడు. కాగా ఆదివారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు గ్యాస్ సిలిండర్ పేలడంతో మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు మంటలు ఆర్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకయింది. అప్పటికే షెడ్డు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం లేకపోయినా, సుమారు రూ.5 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ నకిరేకంటి ధర్మా తెలిపారు.



# ప్రజల జీవన విధాన మార్పుతోనే క్యాన్సర్ వ్యాధి

### ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి

**మునగాల డిసెంబర్ 6 ప్రభాతవార్త** ప్రజల జీవన విధానం మార్పులతోనే క్యాన్సర్ వ్యాధి సంభవిస్తుందని ఎమ్మెల్యే నలమాద .ఉత్తం పద్మావతి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొక్కిరేణిలో సేవా భారతీ ఆధ్వర్యం లో క్యాన్సర్ పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనిషి ఆహారం మార్పులతో సోకుతున్నట్లు వైద్యులు చెబుతున్నారని అన్నారు.ఎక్కువగా మహిళల్ని క్యాన్సర్ వ్యాధి వస్తుందన్నారు. వయసుతో సంబంధం లేకుండా ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి అన్నారు. ప్రభుత్వ ఎన్సిడి ద్వారా 30 ఏళ్ల పాటిన ప్రతి ఒక్కరూ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు చేయించుకోవాలన్నారు. నియోజకవర్గంలో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు ఉచితంగా చేయించుకునేందుకు వైద్య సేవలు ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నట్టు చెప్పారు. అనంతరం వైద్యశాల ఆవరణలో మొక్కను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఎంహెచ్వో చంద్రశేఖర్ కిమ్స్ వైద్యశాల క్యాన్సర్



వైద్య నిపుణులు కృపా బజాజ్ సేవా భారతి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోటు. శ్రీనివాస్ సేవా భారతి తెలంగాణ కార్యదర్శి ఉసులవర్తి. వాసు సంఘ సేవకులు లక్ష్మణాచార్య తాసిల్దార్ ఆంజ నేయులు ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నల్లపాటి. శ్రీనివాస్ కొప్పుల. జైపాల్ రెడ్డి మట్టయ్య జానకి రెడ్డి మాజీ సర్పంచ్ ప్రభాకర్ మాజీ ఎంపీపీ రాములు తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో నైతిక విలువలు పెంపొందించాలి



### డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

**కోదాడ, జనవరి 6, ప్రభాతవార్త:** విద్యా సంస్థలు సమాజంలో నైతిక విలువలు పెంపొందించేందుకు కృషి చేయాలని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి పట్టణ పరిధిలోని దుర్గాపురంలో మదీనా తుల్ ఉలూం మదర్స స్వర్ణోత్సవాల సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో బాల్యం నుండే విజ్ఞానంతో పాటు సమాజం పై అవగాహన కల్పించాలన్నారు. మదీనా తుల్.. ఉలూమ్ మదర్స చక్కని నడవడికతో కూడిన ఆధ్యాత్మిక సామాజిక విద్యను అందించి ఉభయ రాష్ట్రాల్లో పేరు ప్రఖ్యాతలు పొందడం కోదాడకే గర్వకారణం అన్నారు. గత 50 ఏళ్లుగా మదర్సాలో ఉచిత వసతితో విద్యను అందిస్తున్న పాఠశాల వ్యవస్థాపకులు అబ్దుల్ ఖాద్రి రాషాదీ, మోలానా అహ్మద్ నద్వి లు అభినందనీయులన్నారు. మరో ముఖ్య అతిథి ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా నంబర్ మోలానా అబూ తాలిబ్ రహమానీ మాట్లాడుతూ కోదాడలో గత 50 ఏళ్లుగా ఆధ్యాత్మిక సామాజిక విద్యను అందిస్తూ విరాజిల్లుతున్న మదర్స ఆధ్యాత్మిక సామాజిక చైతన్యానికి పునాదిగా నిలిచిందని కొనియాడారు. సమాజంలో ధర్మరక్షణ ఆధ్యాత్మిక విద్యాసంస్థలతోనే జరుగుతుందన్నారు. లోక కళ్యాణం కోసం ఆధ్యాత్మిక సంస్థలు విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించి పరిపూర్ణమైన వ్యక్తులుగా తయారు చేయాలన్నారు. జాతీయ సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు మదర్సాలో గత 50 ఏళ్లుగా వందలాది మంది విద్యార్థులు హాఫీజ్ కోర్సులు పూర్తి చేయడం అభినంద నీయమన్నారు . ఈ సందర్భంగా ఖురాన్ లోని సమాజ హిత అంశాలను ఆయన ప్రస్తావించారు గత రెండు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్న స్వర్ణోత్సవాలకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ముస్లింలు, పూర్వ విద్యార్థులు భారీగా తరలివచ్చారు. అర్ధరాత్రి వరకు ఆధ్యాత్మిక ప్రసంగాలు, అల్లాను కీర్తిస్తూ పాడిన స్తోత్రాలు సబికుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించాయి నిర్వాహకులు అహ్మద్ మోలానా నదివి మాట్లాడుతూ మదర్సా స్వర్ణోత్సవాలు కోదాడలో చారిత్రాత్మకంగా నిలిచిపోతాయి అన్నారు. ఈ సందర్భంగా వందలాది మందికి అన్నదానం నిర్వహించారు.

# రైతులు కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుంది

**అనంతగిరి జనవరి 06 ప్రభాత వార్త:** రైతుల కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ అంటేనే మోసం,దగా అని మరోసారి రుజువైందని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రాల్లోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు స్థానిక మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాలతో రైతులకు మద్దతుగా నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలుగా కాంగ్రెస్ చేతిలో రైతులు మోసపోతూనే ఉన్నారని విమర్శించారు. రైతుభరోసా కింద రూ.15 వేలు ఇస్తామని ఎన్నికల ముందు చెప్పి.. ఇప్పుడు రూ.12 వేలే ఇస్తామని సవాలక్ష కండీషన్లు పెట్టారని మండిపడ్డారు. రైతుభరోసా మోసానికి జనవరి 26న అధికారికంగా రేవంత్ ప్రభుత్వం తెరలేపుతున్నదని విమర్శించారు. కాంగ్రెస్ తీరుకు మోసం అనే పదం చిన్నదవుతుందని అన్నారు దగా, నయవంచన పదాలు కూడా సరిపోవని మండి పడ్డారు. రైతులకు కాంగ్రెస్ చేసిన ద్రోహం రాష్ట్ర చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతుందన్నారు. రైతు భరోసాను రూ.12 వేలకు కుదించి సంబురాలు చేయాలంటూ కాంగ్రెస్ చెప్తున్నది. కోతలు పెట్టినందుకు సంబురాలు చేయాలా? ఓట్ల కోసం ఎన్నికల్లో మాయమాటలు చెప్పి మోసం చేసినందుకు క్షీరాభిషేకాలు చేయాలా? కాంగ్రెస్ అబద్ధాలకు డిక్షనరీలో కొత్త పదాలు కనిపెట్టాలి. రైతు రుణమాఫీ, రైతుబంధుకు రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి కేసీఆర్ రైతుబంధువుగా నిలిచారన్నారు. గతంలో రైతుబంధుకు ఇచ్చిన రూ.10 వేలనే రేవంత్ రెడ్డి



బిచ్చం అని అవమానపర్చారని గుర్తు చేశారు. ఇప్పుడు దానికి అదనంగా కేవలం రూ.2 వేలు పెంచి ముష్టి వేస్తున్నారా? అని ఆయన ప్రశ్నించారు. మోసం చేసినందుకు 70 లక్షల మంది రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలనీ డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీని సీఎం రేవంత్ నిలబెట్టుకోవడం లేదు. ఉమ్మడి రాష్ట్రంలో కన్నా తెలంగాణలోనే ప్రభుత్వ ఉద్యోగుల పరిస్థితి దిగజారిందని రేవంత్ అనడం వారిని అవమానించడమే అవుతుందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు యండి అఫ్జల్, సీనియర్ పార్టీ నాయకులు పి వీరయ్య, ఐతన బోయిన వెంకటేశ్వర్లు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భుక్యా బోస్, పోర్ల సత్యనారాయణ ప్రచార కార్యదర్శి ఎస్ డి సైదా, బెల్లంకొండ ఏడుకొండలు, మన్నెం హరీష్, సొసైటీ చైర్మన్ ఉషారాణి హనుమంతరావు, నెలకుర్తి ఉపేందర్, గంగూరి నందు, షేక్ హసన్, గుగులోతు సైదా, శివ, గోపి తదితరులు పాల్గొన్నారు.

## నేటితో పూర్తికానున్న సర్వే

**నడిగూడెం, జనవరి 6, ప్రభాతవార్త** ఇందిరమ్మ గృహాల సర్వే నేటితో పూర్తి కానుంది. ప్రభుత్వము ముందుగా నిర్ణయించిన ప్రకారం డిసెంబర్ 31 నాటికి పూర్తి చేయాలి. సాంకేతిక కారణాలు, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు వివిధ పనుల్లో నిమగ్నం కావడం, గృహాల సర్వేకు సంబంధించి యాప్ సాంకేతిక లోపాల కారణంగా వివరాలు అప్లోడ్ కాకపోవడం తదితర సమస్యలతో సర్వేను ప్రభుత్వం పొడి గించింది. సర్వేకు వెళ్ళినప్పుడు ఇంటి వద్ద లేకపోవడంతో రెండు మూడు సార్లు వెళ్లి సర్వే చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలో ప్రభుత్వము మళ్లీ గడువు పెంచింది. సర్వే పూర్తి కాగానే లబ్ధిదారుల ఎంపిక ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గ్రామ సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా 23 మండలాల్లో, ఐదు మున్సిపాలిటీలలో నేటితో సర్వే పూర్తికానుంది.




## హమాలీల సమస్యలు పరిష్కరించాలి

*నడిగూడెం , జనవరి 6, ప్రభాతవార్త*

సమస్యలు పరిష్కరించాలని హమాలీలు చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన కూలీరెట్లను అమలు చేయాలని మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. ప్రభుత్వము గతంలో ఇచ్చిన హామీ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెంచాల్సిన కూలి రేట్ల విషయంలో నిర్లక్ష్యం చేయడం సరైనది కాదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీరేట్లను పెంచాలన్నారు. ఐదారు రోజులుగా నిరసన దీక్షలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయం అన్నారు. బియ్యం సరఫరా నిలిచిపోయిన నేపథ్యంలో అధికారులు చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు.

## ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు

*నడిగూడెం, జనవరి 6, ప్రభాతవార్త*

202526 విద్యా సంవత్సరంలో మోడల్ పాఠశాలల్లో ఆరవ తరగతిలో ప్రవేశానికి గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. అదేవిధంగా ఏడు నుంచి పదవ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేసేందుకు ప్రభుత్వము నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈనెల 6 నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవచ్చు. ఫిబ్రవరి 28 దరఖాస్తులు చేసుకునేందుకు తుది గడువు. ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారు. ఏడు నుంచి పదవ తరగతి వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుంది. నల్గొండ జిల్లాలో 17, సూర్యాపేట జిల్లాలో 9, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏడు మోడల్ స్కూల్స్ ఉన్నాయి. ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కుల ప్రకారం సీట్లు కేటాయిస్తారు. ఎస్సీ ఎస్టీ బీసీ ఇతర వర్గాలకు చెందిన వారికి రిజర్వేషన్లు వర్తిస్తాయి. స్థానికులకు ప్రాధాన్యత ఇస్తారు. ఓసీలు 200 రూపాయలు, ఎస్సీ ఎస్టీ బీసీ ఈడబ్ల్యూఎస్ దివ్యాంగులు 125 రూపాయలు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ కోరుతున్నారు.

## రైతు భరోసా రూ.15 వేలు ఇవ్వాలి

*నడిగూడెం, జనవరి 6, ప్రభాతవార్త*

రైతు భరోసా కింద ప్రతి సంవత్సరం 15000 రూపాయలు జమ చేయాలని రైతు సంఘం నాయకులు ఏనుగుల వీరాంజనేయులు కోరారు. ప్రభుత్వము 12 వేల రూపాయలు మాత్రమే చెల్లిస్తామని నిర్ణయించడం అన్యాయం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వము రైతులకు ఇచ్చిన హామీని అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతు భరోసా కింద ఒక్కో సీజన్కు 7500 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చి ప్రస్తుతం 6000 రూపాయలు ఇస్తామని ప్రకటించడం సరైనది కాదన్నారు. ఈ వాన కాలంలో రైతు భరోసా పథకము అమలు చేయలేదన్నారు. రైతుల ఖాతాల్లో పైకము జమ కాకపోవడంతో సొంతంగా పెట్టుబడి పెట్టుకుని వ్యవసాయ పనులు పూర్తి చేశారన్నారు. ప్రభుత్వము ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా 15000 రూపాయలు అమలు చేయాలన్నారు.

## ఆరవ తరగతిలో ప్రవేశానికి దరఖాస్తులు

*నడిగూడెం, జనవరి 6, ప్రభాతవార్త*

202526 విద్యా సంవత్సరంలో మోడల్ పాఠశాలల్లో ఆరవ తరగతిలో ప్రవేశానికి గాను దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. అదేవిధంగా ఏడు నుంచి పదవ తరగతిలో ఖాళీగా ఉన్న సీట్లు భర్తీ చేసేందుకు ప్రభుత్వము నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈనెల 6 నుంచి ఆన్ లైన్ లో దరఖాస్తులు చేసుకోవచ్చు. ఫిబ్రవరి 28 దరఖాస్తులు చేసుకునేందుకు తుది గడువు. ఆరవ తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారు. ఏడు నుంచి పదవ తరగతి వరకు మధ్యాహ్నం రెండు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుంది. నల్గొండ జిల్లాలో 17, సూర్యాపేట జిల్లాలో 9, యాదాద్రి భువనగిరి జిల్లాలో ఏడు మోడల్ స్కూల్స్ ఉన్నాయి. ప్రవేశ పరీక్షలో వచ్చిన మార్కుల ప్రకారం సీట్లు కేటాయిస్తారు. ఎస్సీ ఎస్టీ బీసీ ఇతర వర్గాలకు చెందిన వారికి రిజర్వేషన్లు వర్తిస్తాయి. స్థానికులకు ప్రాధాన్యత ఇస్తారు. ఓసీలు 200 రూపాయలు, ఎస్సీ ఎస్టీ బీసీ ఈడబ్ల్యూఎస్ దివ్యాంగులు 125 రూపాయలు ఫీజు చెల్లించి దరఖాస్తు చేసుకోవాలి. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్ కోరుతున్నారు.

## ఆర్జీలను సత్వరమే పరిష్కరించాలి

*భువనగిరి, జనవరి 6 ప్రభాతవార్త*



: వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలసి స్వీకరించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుంచి 48 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటి కప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 35, జిల్లా పంచాయతీ శాఖ 6, హౌసింగ్ 3,మున్సిపాలిటీ, రోడ్లు, భవనాలు ఎక్సైజ్, పరిశ్రమలు ఒక్కొకటి చొప్పున వచ్చాయి.ఈ కార్య క్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తుండడం అభినందనీయం

అదనపు కలెక్టర్ వీరారెడ్డి

*భువనగిరి, జనవరి 6 ప్రభాతవార్త*



ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారుల దరికి చేరేలా విస్తృత స్థాయిలో ప్రచారం నిర్వహిస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు వార్త దినపత్రిక వెలుగులోకి తెస్తుండడం అభినందనీయమని జిల్లా అదరపు కలెక్టర్ జి వీరారెడ్డి అన్నారు. సోమవారం ఆయన వార్త యాజమాన్యం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను కలెక్టరేట్ లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలను వెల్లులోకి తెస్తూ వాటి పరిష్కారానికి అధికారుల,ప్రజల మధ్య వారధిగా వార్తా దినపత్రిక కృషి చేస్తుండడంలో ముందు వరుసలో నిలుస్తుండడం హర్షనీయం మన్నారు. ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోని ప్రజలకు చేరేలా వార్త జర్నలిస్టులు ప్రత్యేక కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో శోభారాణి, వార్త యాదాద్రి జిల్లా బ్యూరో పురుగుల మల్లేశం, వార్త పాత్రికేయులు ఆరుముల్ల సుదర్శన్, ఎమ్మె బాలరాజు,సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గజవెల్లి వెంకటేశ్వర్లు,దేవరపల్లి శ్రీనివాస్ రెడ్డి, దబ్బటి రమేష్, పెండెం రవి, కుల్ల సిద్ధులు, జూపల్లి బాలకృష్ణ, చామల మహేందర్ రెడ్డి, తాళ్లపాక మహేష్ ,మక్తల జగన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు

## 25 కేజీల బియ్యం విరాళం

**నడిగూడెం, జనవరి 6, ప్రభాతవార్త** మండల కేంద్రానికి చెందిన చీమ దుర్గయ్య తండ్రి మైసయ్య డిసెంబర్ 26 తారీఖున ప్రమాదవశాత్తు బైక్ పై నుండి కిందపడి చేయి కి గాయం కావడంతో విషయం తెలుసుకున్న మండల కేంద్రానికి చెందిన



కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లెపు శ్రీనివాస్ వారి కుటుంబానికి 25 కేజీల బియ్యం తోపాటు నెలకు సరిపడా సరుకులను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చీమ యాకూబ్, గంటే పంగు వీరబాబు,రమేష్,పల్లపు నాగేశ్వరరావు,గుంజ పెద్ద వెంకన్న,గుంజ తిరుమలేష్, దేవరంగుల ఎల్లయ్య, గుంజ మురళి,తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్ బాల్ క్రీడలో రాణించాలి

*కట్టంగూర్, జనవరి 6, ప్రభాతవార్త*

ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 3 నుండి 12 వరకు చెరువు అన్నారం హై స్కూల్ గ్రౌండ్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ జట్టుకు నిర్వహిస్తున్న శిక్షణ శిబిరానికి ముఖ్య అతిథులుగా హాజరైన పాఠశాల ప్రధానో పాధ్యాయులు కందాల రమా క్రీడాకారులను పరిచయం



చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జట్టులోని టీం సభ్యులు ఈ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగ పరుచుకుంటూ హ్యాండ్ బాల్ క్రీడలో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ ,రాష్ట్రస్థాయి క్రీడలలో నల్లగొండ జిల్లా జట్టును ప్రథమ స్థానంలో నిలపాలని క్రీడాకారులకు తమ ఆశీస్సులను అందజేశారు. ఈనెల 18 నుండి 20 వరకు కరీంనగర్ జిల్లాలో జరిగే 46 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ లో ఈ జట్టు పాల్గొంటుందని, ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి, శ్రీనివాస్, కోటిలింగం, నగ్నేష, లింగయ్య, సంపత్, జట్టు కోచ్ మహేష్ పాల్గొన్నారు.

## చండూరు మున్సిపాలిటీలో గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటు చేయాలి

*చండూరు,జనవరి6,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీలో గ్యాస్ ఏజెన్సీ ఏర్పాటు చేయాలని సోమవారం జాగృతి వినియోగదారుల సంక్షేమ సంఘం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు.గ్యాస్ ఏజెన్సీ లేక వేలాదిమంది వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇతర ప్రాంతాలకు వెళ్లి రావడంతో వినియోగదారులకు అదనపు భారం 50 రూపాయలనుండి 60 రూపాయల వరకు గ్యాస్ ఏజెన్సీ వాళ్లు వసూలు చేస్తున్నారని ,మండల ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్యాస్ డీలర్ నియామకం ఏర్పాటు చేయాలని ప్రజల పక్షాన కోరుతున్నామని అన్నారు.గతంలో కూడా గ్యాస్ ఏజెన్సీ కావాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని ఇప్పటికి కూడా సమస్య తీరకపోవడంతో వినియోగదారులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. తక్షణమై అధికారులు స్పందించి చండూరు పట్టణానికి గ్యాస్ ఏజెన్సీ వచ్చే విదంగా చూడాలని ప్రజల పక్షాన ఆశిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో జాగృతి వినియోగదారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తిరందాస్ ఆంజనేయులు,కార్యదర్శులు తాందారి యాదయ్య,ఉపాధ్యక్షులు గండూరి నరసింహ,సహాయ కార్యదర్శి జూలూరు వెంకటేశం,కోశాధికారి గంజి వెంకటేశం,తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల అభివృద్ధికి కృషి

*కోదాడ, జనవరి 6, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలల అభివృద్ధికి కట్టుబడి కృషి చేస్తుందని స్థానిక శాసన సభ్యురాలు నలమాద పద్మావతి రెడ్డి పేర్కొన్నారు సోమవారం మండల పరిధిలోని నెమలిపురి కాలనీలో గల సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో కోటి రూపాయల నాబార్డు నిధులతో నిర్మించిన ఐదు అదనపు గదులను ఆమె ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అక్షరాస్యత శాతాన్ని పెంచే దిశగా, నైపుణ్యంతో కూడిన విద్యను అందించడం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు అందులో భాగమే ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు అన్నారు. గురుకుల పాఠశాలల లోని విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తమ పాఠశాలలో వంటగది, డైనింగ్ హాల్ డార్మెటరీ, పాఠశాల గదులలో ఫర్నిచర్ కావాలని అడగగా అన్ని అవసరాలను తీర్చేందుకు కృషి చేస్తానని ఆమె హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్ రెడ్డి నాయకులు కృష్ణారెడ్డి బాల్రెడ్డి ఇర్ల సీతారామిరెడ్డి సుందరి వెంకటేశ్వర్లు మందలపు శేషు అమరనాయుని వెంకటేశ్వర్లు హనుమంతరావు పాఠశాల ప్రిన్సిపల్ ఝాన్సీ రాణి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

*కోదాడ జనవరి 6 ప్రభాతవా ర్త*




మెప్మా విభాగంలో పనిచేస్తున్న మహిళలు పట్టణంలో అట్టడుగున ఉండే పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని మండలా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మెప్మా సిబ్బంది తో ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదరికం, నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా మహిళలు చట్టాలపై అవ గాహన పెంచు కోవాలని సూచించారు. బాల్యవివాహాలు, పిల్లల్ని పనిలో పెటు ట్టకోవడం, వరకట్న వేధింపులు, గృహహింస వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. పేదలకు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ సరస్సులో మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, కమిషనర్ రమాదేవి న్యాయవాదులు గట్ల నరసింహారావు, ,అబ్దుల్ రహీం, ఉయ్యాల నరసయ్య, చలం, బండారు రమేష్ బాబు, మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వాయిల సింగారం నూతన వివోఏ ఎన్నిక

*అనంతగిరి జనవరి 06 ప్రభాత వార్త:*




మండల పరిధిలోని వాయిల సింగారం గ్రామంలో నూతన వివోఏ ను నియ మించినట్లు ఏపీఎం లక్ష్మి తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాటా ల్డుతూ గత వివోఏ ను కొన్ని కారణాల చేత విధుల నుండి తొలగించగా తిరిగి నూతన వివోఏ ఎన్నిక పలుమార్లు వాయిదా పడింది కాగా సోమవారం వివో అధ్యక్షురాలు బుర్ర కళ్యాణి అధ్యక్షతన సంఘం సభ్యుల సమావేశం ఏర్పాటు చేసి నూతన పోతరాజు కళ్యాణిని మెజారిటీ సభ్యులు ఎన్నిక చేసినట్లు ఆమె తెలిపారు. నూతన విఓఏగా ఎన్నిక కాబడిన కళ్యాణకు శుభాకాంక్షలు తెలుపుతూ విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించి సంఘం సభ్యులకు సమన్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిసి ఏసు ఎమ్మెస్ అధ్యక్షురాలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

## సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

*చిలుకూరు జనవరి 6 ప్రభాతవా ర్త*



మండలంలోని ఆచార్యుల గూడెం గ్రామంలో ఎం జి ఎన్ ఆర్ జి ఎస్ నిధుల ద్వారా మంజూరైన నాలుగు లక్షల రూపాయలతో ఎస్సీ కాలనీలోని చర్చి దగ్గరలో సిసి రోడ్డు నిర్మాణ పనులను సోమవారం ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ కార్యదర్శి గుండెపునేని రామారావు మాజీ జెడ్పిటిసి బొలిశెట్టి శిరీష నాగేంద్రబాబు మాజీ ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య మాజీ సర్పంచ్ మూసి లక్ష్మీనారాయణ నాయకులు తిరుపతయ్య మైలారిశెట్టి కోటేశ్వరరావు బొడ్డుపల్లి బిక్షం మూసి శ్రీనివాసు నెమ్మాది కృష్ణయ్య ఆకుల నాగేశ్వరరావు శంకర్ సీతారాములు శ్రీనివాసచారి సైదాచారి వీరేందర్ రమేష్ పాపారావు తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కంటి వైద్యశిభిరం




**చండూరు,జనవరి6,ప్రభాతవార్త:** నల్లగొండ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో చండూరు మండల, పట్టణ ఆర్యవైశ్య సంఘం,సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రివారి సహకారంతో స్థానిక భవాని ఫంక్షన్‌హాల్ సోమవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిభిరాన్ని జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు తేలుకుంట్ల చంద్రశేఖర్ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిభిరాన్ని అందరూ వినియోగించుకోవాలని అన్నారు.ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషం కలిగిస్తుందని,అందరి సహకారంతో ఇంకా మరిన్ని కార్యక్రమాలు చేస్తామని తెలిపారు.ఉచిత కంటివైద్య శిభిరంలో సుమారుగా 250 మందికి పరీక్షలు చేసి 35 మందికి ఆపరేషన్ అవసరం అని నిర్ధారించి వారిని సూర్యాపేట లయన్స్ హాస్పిటల్‌కు తీసుకొని వెళ్లడం అక్కడ ఆపరేషన్‌లు చేయించి తిరిగి వారిని మంగళవారం చండూరుకు తీసుకొని వస్తామని నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, వాసవిమాత గుడి చైర్మన్ తేలుకుంట్ల జానయ్య,జిల్లా ఉపాధ్యక్షులు మిర్యాల శ్రీనివాస్, కర్నాటి శ్రీనివాస్,తాడిశెట్టి వెంకన్న,మండల అధ్యక్షులు తడకమల్ల శ్రీధర్, కోశాధికారి దాచేపల్లి సంపత్,పట్టణ కార్యదర్శి వాస రాంబాబు, కోశాధికారి సోమారపు చంద్రుడు,యువజన సభ్యులు సాయితేజ శ్రవణ్, శివ, చండూరు బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులుకొత్తపాటి సతీష్,చండూరు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు సంగు జానయ్య,సభ్యులు జగదీశ్, రఘుమారెడ్డి, సూర్యాపేట లయన్స్ కంటి ఆసుపత్రి వైద్య బృందం డాక్టర్ పవన్,డాక్టర్ జానీకో, ఆర్డినేటర్ వీరేంద్రచారి, పట్టణ ప్రముఖులు ,వైశ్యసంఘం సభ్యులు,మహిళవిభాగం ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

# తైక్వాండో పోటీలలో గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం

...అభినందించిన ఎస్ఐ వెంకన్నగౌడ్

**చండూరు,జనవరి6,ప్రభాతవార్త:**



చండూరు మున్సిపాలిటీలో గల గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఆదివారం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీలలలో పాల్గొని ,ఉత్తమ ప్రతిభ కనబరిచి ఎండి.రేయాన్ (8వతరగతి)బంగారు పతకం, ఎన్.మధుశ్రీ(7వ) రజత పతకం ,బి.అనన్య కాంస్యపతకాలను సాధించి తమ సత్తా చాటారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని వివిధ ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల నుంచి సుమారుగా 200మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు చండూరు ఎస్ఐ ఎన్.వెంకన్నగౌడ్ శాలువాకప్పి, మెడల్స్, సర్టిఫికెట్‌లను అందజేసి అభినందించారు.ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యార్థులు రాష్ట్ర,జాతీయ,అంతర్జాతీయ వేదికలలో ఇదే స్ఫూర్తితో విజయాలు సాధించి పాఠశాలకు ,అధ్యాపకులకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు,గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డా.కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆత్మరక్షణకోసం ,శారీరక ధృఢత్వం కోసం తైక్వాండో విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందని,తమ పాఠశాలలో విద్యార్థులకు అన్నిరంగాల్లో నైపుణ్యం పెంచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని,వారిలో ఆత్మస్థైర్యాన్ని పెంచడానికి వివిధ వేదికలపై జరిగే కార్యక్రమాలకు వారిని పంపడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న,ప్రిన్సిపాల్స్ సత్యనారాయణమూర్తి,పులిపాటి రాధిక, కందుల లక్ష్మయ్య,గణేష్,కోచ్ రమేష్,తదితరులు పాల్గొని చిన్నారులను అభినందించి,ఆశీర్వదించారు.

# ఆత్మరక్షణకు తైక్వాండో దోహదపడుతుంది

...తైక్వాండో విజేతలకు ఘన సన్మానం

...అభినందించిన ఎస్ఐ శోభన్‌బాబు




**నాంపల్లి,జనవరి6,ప్రభాతవార్త:** తైక్వాండో నేర్చుకోవడంవల్ల విద్యార్థులకు ఆత్మరక్షణతోపాటు శారీరక దృఢత్వానికి దోహదపడుతుందని నాంపల్లి ఎస్ఐ శోభన్‌బాబు అన్నారు.ఈ నెల 5వ తేదీ ఆదివారం ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలు భువనగిరిలో జరిగాయి.ఈ పోటీలలో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు.5వ తరగతి విద్యార్థి కె.విగ్నేష్ బంగారు పతకం సాధించగా,6వ తరగతి విద్యార్థులు కె.వర్షిత,ఎం.ఒలీవ్ శ్రేష్ట, ఎం.అర్జున్(3వతరగతి), ఎం.మణికంఠ( (5వ తరగతి)సిల్వర్ మెడల్స్‌ను సాధించారు. వి.సాత్విక, జి.ప్రవీణ్, ఎస్కే.అజ్మల్,పి.అకిర నందన్, ఎస్.వర్షిత, వి.శ్రీమాన్, కె.యాదగిరి, జె.సుశాంత్, మణికంఠ పతకాలు సాధించారు.సోమవారం విజేతలను ఎస్ఐ.శోభన్‌బాబు మెడల్స్, సర్టిఫికెట్‌లను అందించి,శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు జాతీయ,రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని పతకాలు సాధించి నాంపల్లికి,చదువుకున్న పాఠశాలకు,తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు.ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మరక్షణకోసం తైక్వాండో నేర్చుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్లు సరికొండ వెంకన్న,కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు,రామేశ్వరి,ట్రైనర్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

# పి ఆర్ టి యు టి యస్ 20 25 క్యాలెండర్ ఆవిష్కరన

**శాలిగౌరారం ప్రభాతవార్త జనవరి 6** శాలిగౌరారం మండల పరిధిలోని వల్లాల మోడల్ స్కూల్ లో సోమవారం నాడు పి ఆర్ టి యు టి యస్ 2025 సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్క రించారు, ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్ మరియు ఉపాధ్యాయులు కుక్కడపు శ్రీనివాసు,చిత్తలూరి సత్య నారాయణ, కేతేపల్లి శ్రీను, సంపత్ కుమార్, కృష్ణయ్య,శ్రీరాములు, సంధ్యా రాణి, సంధ్య, సంగీత, అనురాధ,శ్వేత, స్వప్న, సృజన, ఆంజ నేయులు, రవి, యూనుస్,మల్లేష్, వేణు,సహన, జేబున్నీసా, రాధ, సరస్వతి, సువర్ణ, పావని, రాజు , వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు



# సావిత్రి బాయి పూలే ఎక్సలెన్స్ నేషనల్ అవార్డు



**నార్కట్‌పల్లి, జనవరి 6 ప్రభాతవార్త** మనం స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ప్రతి రోజు 100 నుండి 200 మంది నిస్స హాయులు, నిరుపేదల ఆకలిని తీరుస్తూ గొప్ప సేవా కార్య క్రమాన్ని చేపడుతున్న సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజు చేస్తున్న సమాజ సేవా కార్యక్రమం ఎంతో గొప్పదని ఇటువంటి మంచి కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ తమ సహాయ సహకారాలను అందించాలని అన్నారు మాజి కేంద్ర మంత్రి సముద్రాల వేణుగోపాల్ చారి, ప్రాతాని రామకృష్ణ ఫిల్మ్ ఛాంబర్ చైర్మన్.సోమవారం హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో హైద్రాబాదులో నిర్వహించిన కార్యక్రమంలో మనం స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దైద నాగరాజుకు సావిత్రి భాయి పూలే ఎక్సెలెన్స్ నేషనల్ అవార్డును వారు ముఖ్య అతిథులుగా హాజరయి అందజేసి మాట్లాడారు.తన సేవా కార్యక్రమాలను గుర్తించి ఈ అవార్డును అందించిన హోప్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు దైద వెంకన్న దంపతులకు నాగరాజు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




# వ్యవసాయ కార్మికులందరికీ 12వేల వేతనం ఇవ్వాలి

..కంబాలపల్లి ఆనంద్



**చింతపల్లి, జనవరి6,ప్రభాతవార్త:** గ్రామసభలద్వారా వ్యవసాయ కార్మికులందరికీ ఎంపిక చేసి రూ.12వేలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.చింతపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వోకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంబాలపల్లి ఆనంద్ హాజరై మాట్లాడుతూ భూమిలేని వ్యవసాయ కార్మికులు ఉపాధి హామీ 100రోజులు పని పొందినవారికే ఈ పథకాన్ని ఎంపిక చేయ బోతున్నట్టు తెలుస్తుందని, ఇది సరైనది కాదని అన్నారు.ఉపాధిహామీతో సంబంధం లేకుండా వ్యవసాయ కార్మికులకు 12వేల రూపాయలు ఇవ్వాలని, గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవ సాయ కార్మికసంఘం జిల్లా నాయకులు వుడుగుండ్ల రాములు, ఆర్.సత్య నారాయణ, పోతురాజు శ్రీశైలం, గిన్నెల శీను, శ్రీకాంత్, నరేష్, యాదమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహార కార్యక్రమం అభినందనీయం

....అంగిరేకుల శోభ



**చింతపల్లి,జనవరి6,ప్రభాతవార్త:** చింతపల్లి మండలం నెల్వాలపల్లి గ్రామంలోని కేంద్ర ప్రాథమికోన్నత పాఠశాలలో ఉదయం అల్పాహారం కార్యక్రమాన్ని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అంగిరేకుల శోభ సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం తినకుండా ఖాళీ కడుపుతో పాఠశాలకు వచ్చే విద్యార్థులకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని అన్నారు.ఖాళీ కడుపులతో పిల్లలు విద్యను నేర్చుకోలేరని,పాఠశాల టీచర్స్ ఈ కార్యక్రమం కోసం ఆర్థిక సహకారం ప్రతి సంవత్సరం ఒక్కో టీచర్ 2వేల రూపాయలు, అదేవిదంగా మాడెం చిన జంగయ్య పేరెంట్స్ ప్రతి సంవత్సరం 2500 రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చారన్నారు.మొదట ఈ కార్యక్రమాన్ని 6వేల రూపాయలతో ప్రారంభించామన్నారు. అల్పాహారం కార్య క్రమంలో భాగంగా సోమవారం ఉప్మా,టమాటా చట్నీ పెట్టడం జరిగిందని తెలిపారు.వారంలో ప్రతి రోజు పోహా,ఉగ్గాణి, చిత్రాన్నం,వెజిటబుల్ పలావ్ వంటివి అల్పాహారంగా విద్యార్థులకు అందించనున్నట్లు తెలిపారు.ఈ మహత్తర కార్యక్రమానికి సహకరించిన పాఠశాల ఉపాద్యాయిని ఉపాధ్యా యులకు ,గ్రామస్తులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సొనగంటి వేణుగోపాల్,టీచర్స్ భద్రావతి,సునిత,తదితరులు ఉన్నారు.

# వైభవోపేతంగా జరిగిన అయ్యప్ప మహా పడిపూజోత్సవం

**ఎమ్మెల్యే వీరేశం నివాస ప్రాంగణంలో గురుస్వామి జ్యోతి శాస్త్ర కుంభాభిషేక నిపుణులు శ్రీ వెంకటేశ్వర శర్మ నేతృత్వంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నూతన స్వగ్రామ నందు నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన అయ్యప్ప భక్తులు నేతలు కార్యకర్తలు**





*నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 6*

సోమవారం నాడు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నూతన స్వగృహం నందు శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి03 వ మహా పడిపూజ అంగరంగ వైభవంగా అయ్యప్ప స్వామి మహా పడి పూజోత్స వం కుటుంబ సభ్యులతో కలిసి పడ పూజను నిర్వహించారు వందలాది మంది తరలివచ్చి స్వాములు స్వామియే శరణం స్వామి శరణం అంటూ ఆలపించిన కీర్తనలతో పన్నాలగూడెం పరిసరాలు భక్తి పారవశంలో మునిగిపోయాయి ఎమ్మెల్యే సతీ సమేతంగా మరియు పిల్లలతో కలిసి అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామివారికి పంచామృతాభిషేకం పుష్పాభిషేకం చక్రస్నానం జలాభిషేకంతో సుమారు 5 గంటలు ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామికి ప్రత్యేక పూలతో పుష్పాభిషేకం నిర్వహించి పదునెట్టంబడి ముట్టించి ఆరతి ఇచ్చారు అనంతరం ఎమ్మెల్యే దంపతులు స్వాములకు అల్పాహార ప్రసాదాలు వడ్డించారు ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ అయ్యప్ప స్వామి అతీతంగా ప్రతి ఒక్కరూ మాలా ధరిస్తారని అయ్యప్ప వారిలోనే కొలువై ఉంటారు ప్రతి ఒక్కరూ వారి ఆచారాలు తగిన విధంగా దైవ చింతన కలిగి ఉండాలని అలా చేయడం వల్ల మనసు అదుపులో ఉంటుందని మనసు అదుపులో ఉంటే చెడు మన వైపు మన దృష్టి వెళ్లదని తెలిపారు నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరూ అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని శ్రీ శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామిని వేడుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి జ్యోతి శాస్త్ర కుంభాభిషేక నిపుణులు శ్రీ వెంకటేశ్వర శర్మ అయ్యప్ప స్వామి ఆలయ పూజారులు త్రినేత్ర ఫణి శర్మ మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి తెలంగాణ రాష్ట్ర శాసన మండలి డిప్యూటీ మాజీ చైర్మన్ నేతి విద్యాసాగర్ సినీ నటుడు ప్రభాకర్ నగరికల్ మున్సిపల్ చైర్మన్ చెవుగోని రజిత శ్రీనివాస్ గౌడ్ నాలుగో వార్డ్ కౌన్సిలర్ గాజుల సుకన్య శ్రీనివాస్ కౌన్సిలర్లు వివిధ మండలాల అధ్యక్షులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

ఎక్కడ ఉందరని మాలాధారణ చేసిన ప్రతి వ్యక్తిలోనూ ఉంటారని అయ్యప్ప దీక్ష చాలా గొప్పదని కులమత ప్రాంత వర్ణ వర్గాలకు




## నేలపట్ల లింగయ్య కు నివాళులు

**మాజీ ఎంపీటీసీ ఇమ్మడిపాక లక్ష్మీ వెంకన్న**



**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 6** నకిరేకల్ మండలం చందుపట్ల గ్రామానికి చెందిన నేలపట్ల లింగయ్య అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన గ్రామ మాజీ ఎంపిటిసి ఇమ్మడిపాక లక్ష్మీ వెంకన్న. ఈ కార్యక్రమంలో కార్మిక విభాగం రాష్ట్ర నాయకులు సిలువేరు ప్రభాకర్, సీనియర్ మాజీ ఎంపిటిసి గోనె నరసింహారావు నల్లగొండ వెంకన్న , పగడాల శ్రీనివాసరెడ్డి, కుర్ర వీరయ్య, గంట సాయిలు, గుద్దేటి అడిమయ్య, గుండగోని వెంకన్న, కోరిమి కాశయ్య, నేలపట్ల సత్తయ్య, నేలపట్ల తిరుపతయ్య, నేలపట్ల చిన్న సత్తయ్య,తదితరులు పూలతో నివాళులర్పించారు

## అక్రమ నిర్మాణాలపై ప్రజావాణిలో కలెక్టర్ కు ఫిర్యాదు

**చిట్యాల రూరల్, జనవరి 06, ప్రభాతవార్త :**

చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన నందిపాటి యాదయ్య అనే వ్యక్తి గ్రామపంచాయతీ నిబంధనలకు విరుద్ధంగా రోడ్డును ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపడుతున్నాడని ఆరోపిస్తూ ఆగ్రామానికి చెందిన మంకాల శ్రీను సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈవిషయంపై గ్రామ పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా కూడా చర్యలు తీసుకోవడం లేదని, రోడ్డును ఆక్రమించి నిర్మాణాలు చేపట్టడం వల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదుర్కోవలసి ఉంటుందని, వెంటనే అక్రమ నిర్మాణాలను తొలగించి వారిపై చర్యలు తీసుకోవాలని వినతిలో పేర్కొన్నారు.

## శబరిమలకు తరలిన అయ్యప్ప మాలాధారులు

**చిట్యాల రూరల్ ( వెలిమినేడు), జనవరి 06, ప్రభాతవార్త:**



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన అయ్యప్ప దీక్ష మాలాధారులు సోమవారం శబరిమల యాత్రకు బయలుదేరి వెళ్లారు. 41రోజుల పాటు దీక్ష కాలం ముగించుకొని స్థానిక శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయంలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి గురుస్వాములచే ఇరుముడి కట్టుకున్నారు. ఈకార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహ గౌడ్ ఆపార్టీ నాయకులతో కలిసి పాల్గొని అయ్యప్ప మాలాధారులకు పూలమాలలు వేసి ఆశీర్వచనాలు తీసుకున్నారు. శబరిమల యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం స్వాములు స్వామియే శరణమయ్యప్ప నామస్మరణ, కీర్తనలు పాడుతూ అయ్యప్ప స్వామి దర్శనం కోసం శబరిమలకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సుర్కంటి సత్తిరెడ్డి, ప్రధానకార్యదర్శి చిరగోని శ్రీశైలం కార్యవర్గ సభ్యులు పబ్బుగిరి ప్రసాద్, నాయకులు దేశబోయిన మల్లేష్, అంతటి రాజు, గోలి నరేష్, గ్రామస్తులు, అయ్యప్ప మాలాధారులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**చిట్యాల రూరల్ (ఉరుమడ్ల), జనవరి 06, ప్రభాతవార్త :**



చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన వేముల మారమ్మ ఇటీవల మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర డెయిరీ డెవలప్‌మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి మృతురాలి కుటుంబానికి గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా పంపించిన రూ.10వేల నగదును కాంగ్రెస్ పార్టీ నాయకులు, ట్రస్టు సభ్యులు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోనేటి యాదగిరి, గ్రామశాఖ అధ్యక్షుడు చెరుకు సైదులు, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్దన్, ఉద్యమ నాయకులు జనపాల శ్రీను, ట్రస్టు సభ్యులు ఉయ్యాల నరేష్, యాదవ్ సంఘం అధ్యక్షుడు బొడ్డు శ్రీను, కురుపటి లింగయ్య, మేడబోయిన శ్రీనివాస్, వేముల శ్రీను, వేముల లింగయ్య, మర్రి సత్తయ్య, వేముల కృష్ణ, కురుపటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపిక

**నార్కట్‌పల్లి, జనవరి 6 ప్రభాతవార్త** ఎన్ఎస్ఎస్ వాలంటీర్లలో నైపుణ్యాల పెంచే దిశగా భారత ప్రభుత్వ క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ హైదరాబాదు ఆధ్వర్యంలో ఫిబ్రవరి 3 నుండి 9 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నర్సాపూర్ వైఎన్ కళాశాల(ఏ) లు నిర్వహించే జాతీయ సమైక్యతా శిబిరం – 2025కు ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల ఎంపికను ఈ నెల 8 న నిర్వహించనున్నట్లు జాతీయ సమన్వయకర్త డా॥పసుపుల మద్దిలేటి ఒక ప్రకటనలో తెలిపారు.నల్లగొండలోని ఎంజియు పరిధిలోని డిగ్రీ జూనియర్ కళాశాలలు మరియు పాలిటెక్నిక్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ల నుండి వాలంటీర్ల ఎంపికలు జరుగుతాయని ఆయన తెలిపారు.కమ్యూనికేషన్ స్కిల్స్, ఇంగ్లీష్, హిందీ, నాయకత్వ లక్షణాలు, కల్చరల్ అంశాలలో ప్రతిభ ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు బాలురు, ఇద్దరు బాలికలను జాతీయ సమైక్యతా శిబిరానికి ఎంపిక చేసి పంపిచడం జరుగుతుందని , జూనియర్ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలల పిఓలు తమ వాలంటీర్లను తీసుకుని తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు.

## అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు

**చిట్యాల రూరల్, జనవరి 06, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ శివారులోని సర్వే నెం.201లో గల దేవాలయ, ప్రభుత్వ భూములను కొంతమంది రియల్‌ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమిస్తున్నారని గ్రామానికి చెందిన పలువురు సోమవారం నల్లగొండలో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఇటీవల దేవాదాయ, రెవెన్యూ అధికారులు నామమాత్రంగా సర్వే నిర్వహించి సరైన హద్దులు నిర్ణయించలేదని వారిపై చర్యలు తీసుకుని ప్రభుత్వ, దేవాలయ భూములను కాపాడాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేశ్ మాదిగ, నియోజకవర్గ నాయకులు ఏర్పుల రాకేశ్, ఏర్పుల దామోదర్ తదితరులు ఉన్నారు.

## సెమిస్టర్ ఫలితాల విడుదల

**నార్కట్‌పల్లి, జనవరి 6 ప్రభాతవార్త**

మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం లో ఐదుసంవత్సరాల లా డిగ్రీకి సంబంధించిన రెగ్యులర్ మరియు బ్యాక్‌లాగ్ ఫలితాలను విడుదల చేసినట్లు ఎంజియు సిఓఈ డా॥ఉపేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఐదవ సంవత్సరం 10వ సెమిస్టర్ రెగ్యులర్, 5,6,7,8,9 సెమిస్టరల బ్యాక్ లాగ్ , మూడవ సంవత్సరం ఆరవ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ ఫలితాల వివరాలను విశ్వవిద్యాలయం వెబ్సైట్‌లో పొందుపరిచినట్లు ఆయన తెలిపారు.

## తుంగతుర్తి మండలం సింగారం తండా శివారులోని భూమి కొనుగోలులో మంత్రికి మంత్రి పీఏకు ఎలాంటి సంబంధంలేదు

### సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదు

.. తుంగతుర్తి.జనవరి.6. (ప్రభాతవార్త)

సూర్యాపేట్ జిల్లా తుంగతుర్తి మండలం, సింగారం తండాలోని భూమి లావాదేవీలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యక్తిగత సహాయకులు డీ. సైదులు అక్రమాలకు పాల్పడ్డారంటూ కొందరు సామాజిక మాధ్యమాల్లో చేసిన ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని భూమి యజమాని సాయిని వెంకటేశ్వర్‌రావు అన్నారు .సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భూమి కొనుగోలు వ్యవహారంలో సైదులు గానీ, మంత్రి కోమటిరెడ్డి వెంకటొరెడ్డికి ఎలాంటి సంబంధం లేదన్నారు. స్థానికులు కొందరు ఉద్దేశపూర్వకంగా తన భూమిని కబ్జా చేసే ప్రయత్నంలో భాగంగా, తన 16 ఎకరాల భూమికి దగ్గరగా రాత్రికి రాత్రి అక్రమంగా కచ్చ రోడ్డు నిర్మించారని తెలిపారు భూమిని 2008లో కొనుగోలు చేశానని, అప్పటి నుంచి తన స్వాధీనంలోనే ఉందన్నారు. 16 ఎకరాల భూమిలో గ్రామస్తులకు సంబంధించిన ఎలాంటి రోడ్డు గానీ, బాట గానీ లేదన్నారు. అవసరాలరీత్యా ఇటీవలే హైదరాబాద్‌కు చెందిన అశోక్, హరిప్రసాద్‌కు విక్రయించినట్లుగా తెలిపారు. దీనికి కొంతమొత్తం అడ్వాన్స్ రూపంలో కూడా తీసుకున్నానని తెలిపారు. కానీ ఉద్దేశపూర్వకంగా కొంత మంది ఈ భూమి లావాదేవీ విషయంలో వివాదం చేస్తున్నార మీ అన్నారు ఆ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఎలాంటి సమాచారం లేకుండా బాటను నిర్మించుకున్నట్లుగా తెలిపారు. తన భూమిపై కొందరు వ్యక్తులు చేస్తున్నారు ఎలాంటి వాస్తవం లేదని తాను ఈ విషయంలో అధికారులకు ఫిర్యాదు చేశానని తెలిపారు అధికారులు ఈ విషయంలో తనకు తగిన న్యాయం చేయాలని కోరారు.

## డిటిఎఫ్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ

మోతె,జనవరి6,(ప్రభాతవార్త):



డిటిఎఫ్ మండల ఉపాధ్యాయుల సంఘం నూతన సంవత్సర డైరీ,క్యాలెండర్‌లను మండల విద్యాధికారి గోపాలరావు మండల పరిధిలోని సిరికొండ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలలో సోమవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా డిటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పిస్తూ ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలని ,కామన్ స్కూల్ విద్యావిధానాన్ని అనుసరించాలని,తెలంగాణ ప్రభుత్వం రానున్న బడ్జెట్లో విద్యారంగానికి 20శాతం నిధులు కేటాయించాలని,ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిటిఎఫ్ మండల అధ్యక్షులు నాయకపు పరమేష్,మండల ప్రధాన కార్యదర్శి వీరాంజనేయులు,ఉపాధ్యక్షులు రమేష్,కోశాధికారి జానయ్య,జిల్లా కౌన్సిలర్లు సింహాద్రి,వెంకన్న,నాగయ్య,తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

పెద్ద అడిశర్లపల్లి 06 జనవరి (ప్రభాత వార్త):

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గ్రామాలలోని ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేస్తూ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు, సోమవారం నాడు పీఏ పల్లి మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద మణికంఠ ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి పీఏ పల్లి మండలం ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిర్మటి సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు, ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ హాజరయ్యారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి గడపగడపకు ప్రచారం నిర్వహించి స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తలు అందరూ సమన్వయంతో పనిచేసి రాబోవు స్థానిక పోరులో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేందుకు కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని సూచించారు,గత ప్రభుత్వం నామమాత్రంగా రుణమాఫీ చేసి రైతులను మోసం చేసిందని, రైతును రాజును చేయాలన్న లక్ష్యంతో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందని ఆయన తెలిపారు.ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జీర్ణించుకోలేకనే ప్రతిపక్ష పార్టీలు విమర్శలు చేస్తున్నాయని, ప్రతిపక్షాల విమర్శలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ చైర్మన్ మాధవరెడ్డి,నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎల్లయ్య యాదవ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోడియ నాయక్, మాజీ ఎంపీపీలు వంగాల ప్రతాప్ రెడ్డి, తేర సత్యనారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఏడుకొండలు యాదవ్,మండల ప్రధాన కార్యదర్శి అడేపు సతీష్, కొసరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంసింగ్ నాయక్,జిల్లా ఉపాధ్యక్షుడు కాసిరెడ్డి జయంత్ రెడ్డి,ముచ్చర్ల శ్రీకాంత్, చంద్రా రెడ్డి, పిఎసిఎస్ మాజీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ యాదవ్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ నాయక్, బాల కృష్ణ,మాజీ సర్పంచులు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## మండల వైద్యాధికారిగా డి.రాజేష్ బాధ్యతల స్వీకరణ

మోతె,జనవరి6,(ప్రభాతవార్త):



మండల వైద్యాధికారిగా డి.రాజేష్ సోమవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. పెన్‌పహాడ్‌నుంచి మోతెకు బదిలీపై వచ్చినట్లు ఆయన తెలిపారు.


## ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్టుకు నీరు తరలింపు

, జనవరి 06, (ప్రభాతవార్త):

ఎక్కడి నుంచి నీరు వస్తుందో స్పష్టత లేకపోవడంతో ఇంతకాలం డిండి ప్రాజెక్ట్ నిర్లక్ష్యానికి గురైంది. కానీ ప్రాజెక్టుకు కాంగ్రెస్ ప్రభుత్వం రాకతో మోక్షం లభించినట్లు అయింది. ప్రాజెక్టుకు నీటిని ఎక్కడి నుంచి తీసుకురావాలో ప్రభుత్వం స్పష్టంగా ప్రకటించింది. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్టులోకి నీళ్లను తరలించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ప్రాజెక్టుకు నీళ్లను తరలించే అలైన్ మెంట్ పనులకు రూ. 1800 కోట్ల అంచనా వ్యయంతో నీటి పారుదల శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసి ఈ నెల 4న జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఆమోదించిన విషయం తెలిసిందే . ప్రభుత్వ నిర్ణయంతో ఎన్నో ఏళ్లగా ఎదురుచూస్తున్న రైతుల కళ్లల్లో ఆనందం వ్యక్తం అవుతుంది.

## నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవం పాల్గొన్న ఎమ్మెల్సీ కోటిరెడ్డి

పెద్దవూర, జనవరి 6 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని ఏనేమీదిగూడెం గ్రామంలో విశ్రాంత మండల విద్యాధికారి వడ్డపల్లి నర్సిరెడ్డి మనుమరాలు ఆద్యా చిన్నారి నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి సోమవారం నల్లగొండ ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పెద్దలు మెరెడ్డి జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ చెన్ను అనురాధసుందర్ రెడ్డి, వేణుధర్‌రెడ్డి, కంసాని సాంబశివారెడ్డి, కల్లూరి వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన ఆటో డ్రైవర్ కుటుంబానికి ఆటోయూనియన్ చేయూత

పెద్దవూర, జనవరి 6 (ప్రభాతవార్త):



మండల పరిధిలోని తమ్మడపల్లి గ్రామానికి చెందిన జక్కలి చిన్నయ్య(36) అనారోగ్యంతో డిసెంబరు 28న అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం దశదిన కర్మకు కొత్తలూరు ఆటోడ్రైవర్ యూనియన్ సంఘం స్పందించి 50కిలోల బియ్యం, వంట సామాగ్రి ఖర్చులు రూ.10వేల ఆర్థిక సాయం చేయూతనందించింది. నిరుపేద కుటుంబానికి చెందిన ఆటోడ్రైవర్ జక్కలి చిన్నయ్య కుటుంబ సభ్యులను ఆటో యూనియన్ అధ్యక్షులు రావులపాటి శంకర్, ఉపాధ్యాయులు జానపాటి కొండల్, ఆటోయూనియన్ మృతునికి నివాళులర్పించి మృతుని భార్య రమణ, మాతృమూర్తి కౌసల్యకు వితరణ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ కార్యదర్శి కమ్మంపాటి సత్యం, కోశాధికారి జిల్లా కోటేష్, సభ్యులు పసుల రవి, కుక్క సైదులు, సింగారం ప్రశాంత్, కట్ట మహేష్, దోరేపల్లి నవీన్, రావులపాటి రాంబాబు, రావులపాటి మధు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

పెద్దవూర, జనవరి 6 (ప్రభాతవార్త):

తెలంగాణ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులకు అభివృద్ధి చెందిన ఇతర వర్గాల పిల్లలతో సమానంగా నాణ్యమైన విద్యను అందిస్తూ వారిలో సహజ సిద్ధమైన నైపుణ్యాలను వెలికి తీస్తు ఆ విద్యార్థులకు 21వ శతాబ్దపు సవాళ్లను దీటుగా ఎదుర్కొవడానికి సిద్ధం చేస్తుంది. ఈ లక్ష్యంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలలను సంక్షేమ శాఖల ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా నెలకొల్పింది. ఇంగ్లీష్ మీడియంలో విజయవంతంగా నడుస్తున్న ఈ గురుకుల పాఠాలల్లో 5వ తరగతి ప్రవేశానికై ఫిబ్రవరి 23వ తేదీ నాడు 11గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అన్ని జిల్లాలో ప్రవేశ పరీక్ష నిర్వహించబడునని తెలిపారు. దరఖాస్తు చేసుకోవాలంటే నాల్గవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చు. ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవడానికి ఫోటో, సంతకం, ఆధార్ కార్డు, 4వ తరగతి బోనఫైడ్ వీటితో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన పార్టీ శ్రేణులు

రామన్నపేట, జనవరి 6 (ప్రభాత వార్త)

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల బీఆర్ఎస్ నాయకులు సోమవారం మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే పళ్ళ రాజేశ్వర్ రెడ్డిలను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో హైదరాబాదులోని టిఆర్ఎస్ భవన్ లో కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు సాల్వేరు అశోక్, బందెల రాములు, పోతరాజు సాయి, జాడ సంతోష్, ఎండి ఆమేర్, మిర్యాల మల్లేష్, బాలగోని శివ, లవణం రాము లవణం, ఉపేందర్, ఎండి ఎజాస్, చెరుకు ఉపేందర్, శివరాత్రి కుమార్, అంజద్, ముజబ్, ఆరిఫ్, ఉప్పల మహేష్, తదితరులు ఉన్నారు.

## గంజాయి పట్టివేత ఇద్దరు యువకులు అరెస్టు

రామన్నపేట,జనవరి 6 (ప్రభాతవార్త)

ఒడిస్సా రాష్ట్రం నుండి ఆదివారం ఇరువురు వ్యక్తులు అక్రమంగా తరలిస్తున్న గంజాయిని స్వాధీనం చేసుకొని వారిని స్థానిక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదుపులోకి తీసుకున్న ఇరువురు వ్యక్తులను విచారించగా వారు మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన కొంచెం విజయకుమార్ మరొకరు వలిగొండ కు చెందిన శిరిగిరి బోయాజ్ లుగా గుర్తించినట్లు ఈ గంజాయిని భద్రాచలం దాటిన తర్వాత ఆంధ్ర ఒడిస్సా బోర్డర్ నుండి తీసుకు వస్తున్నట్లు వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై మల్లయ్య సోమవారం విలేకరులకు తెలిపారు

# నల్గొండ జిల్లా కలెక్టరేట్ ముందు 28వ రోజు చేరిన నిరవధిక సమ్మె

సమ్మెలో భాగంగా ఆటపాట మాటతో ధూమ్ ధాం నిర్వహించి నిరసన తెలిపిన ఉద్యోగస్తులు





సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 6

సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నలగొండ జిల్లా కలెక్టరేట్ ముందు 28వ రోజు కూడా సమ్మె కొనసాగింది సమ్మెలో భాగంగా ఆట పాట మాట తో దూం ధాం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ బొమ్మగాని రాజు మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు న్యాయం చేయాలని కానీ ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు సమ్మె విరమించాలని ఉద్యోగాలు తీసేస్తాం అని బెదిరిస్తున్నారని ఇది ఎంత వరకు న్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేష్ శంకర్ ఆధ్వర్యంలో దీక్షకు మద్దతుగా భారీ ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈరోజు పూర్తిగా కస్తూర్బా పాఠశాలలో మండల విద్యావనుల కేంద్రాలలో విద్యాసంబంధ అనేక పనులు ఆగిపోయాయని తక్షణమే విద్యార్థుల యొక్క మేలుకోరి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు ముఖ్యమంత్రి పరిష్కరించాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో అసెంబ్లీ ముట్టడిస్తామని విద్యార్థుల శ్రేయస్సు కోసం ఏ పోరాటం చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నామని తెలిపారు రాష్ట్ర హైకోర్టు తీర్పును అడ్డుపెట్టుకొని సమగ్ర శిక్షా ఉద్యోగులకు మొండి చేయి చూపుతున్నారని దానికన్నా ముందే సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని దాన్ని ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవట్లేదని ప్రశ్నించారు. వెంటనే వీరి ఒక్క న్యాయమైన డిమాండ్ లను పరిష్క రించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి మేడి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పాలడుగు పుష్పల త, సాయిలు , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు, ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న,దారం శ్రీనివాస్, ఇటికాల రమేష్, వసంత, సుజాత, మంగ నిరంజన్, చెరక వెంకటకృష్ణ,వేముల నాగయ్య,సుంకోజు భిక్షం, రాగిపని బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, నర్సింగోజు జానకి రాముల, అజీమ్ బాబా, పరమేశ్,నాగభూషణం చారి, రహీం, పాండు నాయక్,కారింగు జానయ్యా, జెల్ల చంద్రమోళి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలకు అండగా బిఆర్ఎస్ బీఆర్ఎస్ కార్యకర్తలకు బీమా ధీమా

కొండ మల్లె పల్లి ప్రభాత వార్త జనవరి6

బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలకు అండగా ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ భరోసా ఇచ్చారు. కొండమల్లెపల్లి మండలం చిన్నఆడిశర్లపల్లి గ్రామానికి చెందిన రావుల వెంకటయ్య బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వాన్ని పొందారు. రావుల వెంకటయ్య కరెంట్ షాక్ తో మృతి చెందారు. రావుల వెంకటయ్య బీఆర్ఎస్ లో సభ్యత్వాన్ని పొందిన కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ బాసటగా నిలిచింది.సోమవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి అందిన రూ.2 లక్షల బీమా చెక్కును నామినీ కుమారుడు రావుల రమేష్ కు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ చిన్నఆడిశర్లపల్లి గ్రామంలో ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ప్రభుత్వం 15 వేలు ఇస్తామని చెప్పి 12 వేలే అంటూ సవాలక్ష కండీషన్లు పెట్టి, జనవరి 26న రైతు భరోసా మోసానికి అధికారికంగా తెరలేపున్నది రేవంత్ ప్రభుత్వం అని ఆయన తెలిపారు . ఎకరానికి 15 వేలు ఇస్తామని 12 వేలకు కుదించడం రైతులను నిలువునా వంచించడమే.



తెలంగాణ రైతాంగం ఈ ద్రోహాన్ని క్షమించరు అని అన్నారు. నమ్మి ఓటేసిన పాపానికి పచ్చి మోసానికి పాల్పడ్డ ఈ కాంగ్రెస్ ను రైతన్నలు పాతరేస్తారు అని తెలిపారు. మోసం అనే పదం చిన్నదైపోతది. దగా, నయవంచన పదాలు కూడా సరిపోవు అని ఆయన అన్నారు.కాంగ్రెస్ రైతాంగానికి చేసిన ఈ ద్రోహం.. తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయంగా మిగిలిపోతది అని అన్నారు కపట నాటకాలకు, నోరు తెరిస్తే అబద్ధాలకు, బూటకపు వాగ్దానాలకు కేరాఫ్ కాంగ్రెస్ ప్రభుత్వం అని రైతాంగానికి అర్థమైపోయింది అని ఆయన తెలిపారు తెలంగాణ చరిత్రలో రేవంత్ రైతుద్రోహిగా మిగిలిపోతాడు అని తెలిపారు.డిక్లరేషన్ కాదు కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చే గ్యారెంటీ అని రాహుల్ గాంధీ అన్నారు అని గుర్తు చేశారు.రైతు భరోసా 12 వేలకు కుదించి సంబరాలు చేయాలని కాంగ్రెస్ అంటోంది. ఎందుకు సంబరాలు చేయాలి రైతన్నలకు 15000 ఇస్తామని చెప్పి కోతలు పెట్టినందుకా? అని ఆయన అన్నారు.ఉద్యమ పార్టీ నుంచి ప్రస్థానం ప్రారంభించి రాజకీయ పార్టీగా మారిన బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలందరికీ అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్టం అభివృద్ధి పథంలో పయనించిందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్య కర్తలెవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందినట్లైతే నామినికీ రూ.2 లక్షల బీమా చెక్కును బీఆర్ఎస్ పార్టీ అందజేస్తున్నదని అన్నారు.కేసీఆర్ రైతుబంధుగా నిలిచారు. రేవంత్ రెడ్డి రాబందుగా మిగులుతారు అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కేసాని లింగా రెడ్డి, రావుల వెంకటేశ్వర్లు,వస్కుల కృష్ణయ్య, గుండాల రాజేష్,వాడిత్య బాలు, తదితరులు పాల్గొన్నారు.

# టీఎం టి యు ఉపాధ్యాయుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**పెద్ద అడిశర్లపల్లి, 06 జనవరి ప్రభాతవార్త:** పి ఆర్ టి యు తెలంగాణ అనుబంధ మోడల్ స్కూల్ ఉపాధ్యాయ సంఘం వ్యవస్థాపక గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటైన పి ఆర్ టి తెలంగాణ మోడల్ స్కూల్ ఉపాధ్యాయ యూనియన్. క్యాలెండర్ ఆవిష్కరణ సోమవారం నాడు దుగ్యాల మోడల్ స్కూల్ జూనియర్ కళాశాల జరిగింది. మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ నకిరేకంటి శ్రీనయ్య తో కలిసి టిఎంటియు నల్గొండ జిల్లా అధ్యక్షులు విజయ భాస్కర్ ఆవిష్కరించారు. టిఎంటియు జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ టిఎంటియు సంఘం 010 వంటి సమస్యల అమలు కొరకు టిఎంటియు కృషి చేస్తుందని తెలిపారు. ఖమ్మం, నల్గొండ ,వరంగల్, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అయినా గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి గారిని మొదట ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరారు. మరియు వీరి వెంట పాఠశాల ఉపాధ్యాయులు అల్తాఫ్, సురేష్, వాసు, పద్మావతి, సునీత, విజయ, గణేష్, గోపాల్, లింగయ్య ,కృష్ణయ్య, శివ, నగేష్, పాల్గొన్నారు.



నల్లగొండ వార్త

# పోలీస్ గ్రీవెన్స్ డే లో ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

నల్గొండ ప్రతినిధి ప్రభాతవార్త జనవరి 6



ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# డ్రైవర్లకు కంటి చూపు మెరుగ్గా ఉండాలి

యంవిఐ లావణ్య, ఎస్సై ఎం.రవీందర్



**కట్టంగూర్, జనవరి 6, ప్రభాతవార్త** డ్రైవర్లకు కంటి చూపు మెరుగ్గా ఉండాలని, తాను నడిపే వాహనంలోని అందరి ప్రాణాలు తన చేతుల్లోనే ఉంటాయని నల్లగొండ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లావణ్య, కట్టంగూర్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం.రవీందర్ లు పేర్కొన్నారు. రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా కట్టంగూరు మండలకేంద్రంలోని న్యూ ఒరిస్సా దాబా వద్ద మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నలగొండ,కట్టంగూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డ్రైవర్లకు కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తెలంగాణలో ఎక్కడా లేని విధంగా మొదటిసారిగా నల్గొండ జిల్లాలో రహదారిపై ప్రమాదాలను నివారించేందుకు డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలతోపాటు కళ్లద్దాల పంపిణీ కార్యక్రమాన్ని వినూత్నం గా చేపట్టినట్లు వెల్లడించారు. హైదరాబాద్ విజయ వాడ జాతీయ రహదారిపై ప్రతిరోజు 70 నుంచి 80వేల వాహనాలు తిరుగుతున్నాయని, ఈ రహదారిపై ప్రమాదాలను నివారించేందుకే వినూత్నంగా డ్రైవర్లకు దాబా హోటళ్లలోనే కంటి పరీక్షలు నిర్వహించి, ఎవరికైనా దృష్టిలోపం ఉన్నట్లయితే తక్షణమే అద్దాలు ఇచ్చే విధంగా జిల్లా పోలీసు, రవాణా శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టినట్లు తెలిపారు. రహదారి ప్రమాదాల వల్ల ప్రాణాలు కోల్పోవడమే కాకుండా కుటుంబాలు వీధిన పడతాయని, ప్రాణాలు కాపాడే ఒక మంచి కార్యక్రమాన్ని డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సతీష్, డిటిఓ మల్లికార్జున్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాడుగులపల్లి లో ప్రత్యేక పశువైద్య శిబిరము నిర్వహించబడును

:మాడుగులపల్లి, జనవరి 06 ప్రభాతవార్త

పశు వైద్య, పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో జనవరి 08 నుంచి ,మాడుగులపల్లి మండలం లోని పరిసర ప్రాంత రైతుల కోసం , ప్రత్యేక పశువైద్య శిబిరం నిర్వహించబడును. ప్రతి పశువును పరిశీలించి ఆరోగ్య సమస్య ఉన్నచో చికిత్స చేయబడును. దూడలకు, పశువులకు (ఆవులు, గేదెలు) నట్టల నివారణ మందులు ఇవ్వబడున ని . ముఖ్యంగా దీర్ఘకాలికంగా ఎదకు రాని పశువులను ప్రత్యేకంగా గర్భాన్ని పరిశీలించి గర్భకోశ చికిత్స చేయబడును, చూడు నిలవని పశువులను ప్రత్యేకంగా గర్భాన్ని పరిశీలించి చికిత్స అందించబడును ఇంకా ఏ విధమైన ఆరోగ్య సమస్యలు గొర్రెలలో, మేకలలో ఆవులలో, గేదెలలో ఉన్నచో పరీక్ష చేసి చికిత్స చేయటం జరుగుతుంది. ముఖ్యంగా రైతులు,పశువులను హాస్పిటల్ కార్యాలయంలో ఉన్న ఆవరణలోని ట్రేవిస్ ( పశువుల బోను) వద్దకు తీసుకొని రాగలరు. ఈ యొక్క కార్యక్రమము ను పశుపోషకులు, రైతులు సద్వినియోగం చేసుకోగలరని, మాడుగులపల్లి మండల పశు వైద్యాధికారి డాక్టర్ వినయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు .

# మండల కంద్రము లో పీఆర్టీయు క్యాలండర్ ఆవిష్కరణ

: వేములపల్లి, జనవరి 06 ప్రభాతవార్త



స్థానిక వేములపల్లి ( మం) తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో శిలిగిగిగిళీ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర కాలమానిని ప్రిన్సిపల్ జి. దీనా సుజాత, మండల విద్యా ధికారి మరియు పిఆర్టియు టీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ మరియు మండల అధ్యక్షులు వంగాల ప్రభాకర్ రెడ్డిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆదర్శాలకు అనుగుణంగా విద్యాభివృద్ధికి పాటుపడుతూ విద్యార్థుల సర్వతోవ ముఖాభివృద్ధికి కృషి చేస్తామని తెలుపుతూ పి ఆర్ టి యు టి ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయులను సన్మానించడం అభినందనీయమని సంఘం సేవలను కొనియాడారు. మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ గారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని తెలుపుతూ విద్యార్థులను భాష, సాహిత్య, సామాజిక, సాంస్కృతిక రంగాల వైపు విద్యార్థులని ప్రోత్సహిస్తూ వారి భావి జీవితానికి బంగారు బాటలు వేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వేములపల్లి పిఆర్టియు టిఎస్ మండల అధ్యక్షులు వంగాల ప్రభాకర్ రెడ్డి, సుంకర బ్రహ్మం, పి.ప్రసాద్, పి.అంజయ్య, వి. కిరణ్ శాంసన్ ,ఏ జానకి రాములు, బి. మల్లేశ, ఎస్. రవీందర్, బి. రవీందర్ నాయక్ ,ఎం.ఉపేంద,ర్ పి. పురుషోత్తం, ఎస్. ఎల్. రాజేష్ , టి.మీనా కుమారి ,ఆర్. లక్ష్మి ,అజయ్, ఖలీల్, నేహ ,భరణి పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలి

.వేములపల్లి, జనవరి 06 ప్రభాతవార్త



మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు వెంటనే అమలు చేయాలని వేములపల్లి మాజీ వైస్ ఎంపీపీ పాదూరు గోవర్ధన డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సోమవారం బుగ్గబావిగూడెంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు మహాలక్ష్మి,రైతు భరోసా, గృహ జ్యోతి,ఇందిరమ్మ ఇళ్ళు,యువ వికాసం,చేయూత వంటి పథకాలను అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చారు.అందులో భాగంగా ఇప్పటివరకు ఏడాది కాలంలో కేవలం ఒకటి,అర అమలు పరిచారు.నాడు ఎన్నికల్లో గెలిచేందుకు ఆరు గ్యారెంటీలు అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామని ప్రగల్భాలు పలికి ఇప్పుడు అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచినా కూడా అమలు చేయకుండా అధికార,ప్రతిపక్షాలు ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటూ ప్రజలను అయోమ యానికి గురి చేస్తున్నారు తప్ప ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు.వెంటనే రైతు భరోసా వానాకాలం,యాసంగి రెండు పంటలకు ఒకే విడతలో విడుదల చేయాలన్నారు.ప్రతి మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇవ్వాలన్నారు.4000 రూపాయలు పెన్షన్ మరియు 10 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలన్నారు.విద్యార్థులకు విద్యా భరోసాతో పాటు యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్నారు,ఇందిరమ్మ ఇండ్లను వెంటనే అర్హులైన వారందరికీ మంజూరు చేయాలన్నారు.రాష్ట్రంలో వెంటనే పూర్తి స్థాయిలో ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పాదూరు శశిధర్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు రొండి శ్రీనివాస్,మండల నాయకులు పతాని శ్రీను,అయితగాని విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిలాండ్ జాయింట్ సెక్రటరీ మాశెట్టి కావ్యా ఎన్నిక

..మిర్యాలగూడ. జనవరి 6 ప్రభాతవార్త



న్యూజిలాండ్ లో నివసిస్తున్న ప్రవాస తెలంగాణ ప్రజల సాంస్కృతిక వారసత్వాన్ని, తెలుగు భాషా, ప్రజల ఆత్మీయ అనుబంధాలను పెంపొందించడానికి ఏర్పడిన ప్రవాస తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ న్యూజిలాండ్ కార్యవర్గానికి జరిగిన ఎన్నికల్లో ఉమ్మడి నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన మాశెట్టి కావ్యా జాయింట్ సెక్రటరీ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత పది సంవత్సరాలుగా న్యూజిలాండ్ లో నివసిస్తూ వివిధ సామాజిక కార్యక్రమాల్లో చురుకైన పాత్ర పోషిస్తున్న తన సేవా తత్పరతను గుర్తించిన అసోసియేషన్ ప్రతినిధులు తన ఏకగ్రీవ ఎన్నికకు సహరించారు.అలాగే అసోసియేషన్ అధ్యక్షుడిగా కోడూరి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా మిర్యాలగూడ పట్టణాని కి చెందిన విశ్వనాథ్ బాల తదితరులు ఎన్నిక య్యారు. ఈ కార్యక్రమంలో అసోసి యేషన్ ప్రముఖులు తెలంగాణ (పట్లోళ్ల)నరేందర్ రెడ్డి , మేకల ప్రసన్న కుమార్ తో పాటు పెద్ద ఎత్తున అసోషియన్ సభ్యులు పాల్గొన్నారు. మిర్యాలగూడ పట్టణానికి చెందిన డైమండ్ బేకరి స్వీట్స్ సంస్థల వ్యవస్థాపకులు. సామాజికవేత్త, లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్, మా శెట్టి శ్రీనివాస్ (డైమండ్) పెద్దకూతురైన మాశెట్టి కావ్యా జాయింట్ సెక్రెటరీ గా ఎన్నిక కావడం పట్ల నల్గొండ జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణానికి చెందిన జాయింట్ కార్యదర్శిగా మాశెట్టి కావ్య, ప్రధాన కార్యదర్శిగా విశ్వనాథ్ బాల ఎందుకు కావడం మిర్యాలగూడ కే గర్వకారణం అని పేర్కొంటున్నారు.

# చెస్ లో ప్రపంచ రికార్డు సాధించిన చిన్నారి

## 1.49 నిమిషాల్లో 50 బోర్డుల్లో చెక్ పెట్టి రికార్డ్ స్థాపన

మిర్యాలగూడ, జనవరి 6 ప్రభాతవార్త

అంతర్జాతీయ క్రీడాకారిణి మాశెట్టి దివ్య శ్రీ శిక్షణలో... మిర్యాలగూడ పట్టణానికి చెంది ప్రస్తుతం న్యూజిలాండ్ లో నివాసముంటున్న ఎన్ఆర్ఐ అయితా పృథ్విరాజ్, కావ్యా దంపతుల కుమార్తె ఏడు సంవత్సరాల చిన్నారి బృందాశ్రీ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించింది. పట్టణంలోని స్థానిక ఐఎంఏ భవనంలో డైమండ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన చదరంగ పోటీలలో బృందాశ్రీ ఈ ఘనత సాధించింది.బృందా శ్రీ కొంతకాలంగా డైమండ్ చెస్ అకాడమీ లో అంతర్జాతీయ క్రీడాకారిణి, కోచ్ దివ్యశ్రీ వద్ద ఆన్ లైన్లో శిక్షణ తీసుకుంటుంది. కాగా ఇటీవల పట్టణానికి చేరుకున్న బృందాశ్రీ సోమవారం నాటి పోటీలలో 50 బోర్డులలో 50 పజిల్స్ లో 1నిమిషం 49 సెకండ్ లలో చెక్ పెట్టి గిన్నిస్ రికార్డ్ సాధించింది. గతంలో ప్రపంచవ్యాప్తంగా రెండు నిమిషాలలో ఈ ఘనత సాధించిన గిన్నిస్ రికార్డు ఉండగా, బృంద శ్రీ దానిని బ్రేక్ చేస్తూ సరికొత్త రికార్డు నెలకొల్పింది. చిన్నారి సాధించిన ఈ ఘనతను రికార్డ్ చేసి, గిన్నిస్ బుక్ నిర్వాహకులకు పంపించడం జరిగిందని, త్వరలోనే వారి నుండి ఆమోద పత్రం వస్తుందని కోచ్ దివ్యశ్రీ తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో చెస్ క్రీడాకారులను తయారు చేసే లక్ష్యంతో చెస్ అకాడమీ నెలకొల్పిన తనకు బృంద శ్రీ రూపంలో సూపర్ కిడ్, మాస్టర్ మైండ్ దొరికడం అదృష్టమని, అకాడమీ నెలకొల్పిన అనతి కాలంలోనే బృంద శ్రీ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించటం హర్షనీయమని కోచ్ దివ్యశ్రీ అన్నారు.చిన్నారిని లయన్స్ క్లబ్ నిర్వాహకులు మాశెట్టి శ్రీనివాస్, గీతా లతోపాటు పలువురు పుర ప్రముఖులు అభినందించారు.



# మిర్యాలగూడ వార్త

# వ్యాధుల భారినపడకుండా పశుసంపదను సంరక్షించుకోవాలి

## -మిర్యాలగూడ పశుసంవర్ధకశాఖ ఏడి శంకర్‌రావు

మిర్యాలగూడ, జనవరి 6 ప్రభాతవార్త



వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రధానమైన పాడి పరిశ్రమను ప్రోత్సహించడంలో భాగంగా పశు సంపదను వ్యాధుల భారినపడకుండా సంరక్షించుకోవాలని మిర్యాలగూడపశుసంవర్ధకశాఖ అదనపు సంచాలకులు డాక్టర్ శంకర్‌రావు అన్నారు. పశుగణాభివృద్ధి సంస్థ, పశుసంవర్ధకశాఖ అధ్వర్యంలో 11వ వార్డు నందిపాడ్‌లో గోపాలమిత్ర పశువైద్య శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు వచ్చే వ్యాధులను ముందస్తుగా గుర్తించి వాటికిఅవసరమైన చికిత్స అందించాలన్నారు. ఈ శిబిరంలో 73 గేదెలకు పలు రకాల వ్యాధులను గుర్తించి అవసరమైన వైద్యాన్ని అందించడంతో పాటు 80 దూడలకు నట్టల నివారణ మందులను తాగించినట్లు తెలిపారు. అదే విధంగా దూడలకు విటమిన్స్, మినరల్స్ సంబంధించిన ఇంజక్షన్లు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజశేఖర్, జెవిఒ జానిపాషా, విఎ హసీం, గోపాలమిత్ర సూపర్‌వైజర్లు బి.శ్రీనివాస్, ప్రభాకర్, వెంకట్‌రెడ్డి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# షీటీమ్ సేవలపై అవగాహన కలిగియుండాలి

## షీటీమ్ ఎస్ఐ నరేష్,

మిర్యాలగూడ, జనవరి 6 ప్రభాతవార్త



షీటీమ్ సేవల గురించి విద్యార్థినిలు అవగాహన పెంచుకోవాలని మిర్యాలగూడ షీటీమ్ ఎస్ఐ నరేష్ అన్నారు. సోమవారం నందిపహాడ్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత, ఆకతాయిల వేధింపుల నుంచి రక్షణ, మాదకద్రవ్యాల వినియోగంవలన జరిగే అనర్థాలను గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు దోసపాటి గణేష్, ఎఎస్ఐ ప్రభాకర్, ఉపాధ్యాయులుభాణావత్ సక్రునాయక్, వెంకట్‌రెడ్డి, మెహరాజ్, వజీద్, జానయ్య, ప్రమీల, కానిస్టేబుల్ మధు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణి

త్రిపురారం. ప్రభాత వార్త.

మండలంలోని నీలాయి గూడెం గ్రామానికి చెందిన ఈద చంద్రమ్మకు సోమవారం రూ 55,000/ ల విలువగల ముఖ్యమంత్రి చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ళ బుచ్చిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ వైద్యం అందించే లక్ష్యంతో ఈ పథకం ప్రవేశపెట్టారన్నారు. ఈ కార్యక్రమంలో బాల సైదిరెడ్డి, హనుమయ్య, ఆరూరి సైదులు, రవీంద్ర చారి, చెన్నయ్య తదితరులున్నారు.



# కలెక్టరేట్ ముందు హమాలీల సమ్మె

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

2024 అక్టోబర్ 4న జరిగిన ఒప్పందం ప్రకారం సివిల్ సప్లై హమాలి కార్మికుల రేట్ల జీవోను వెంటనే విడుదల చేసి పెరిగిన వేతనాలు ఇవ్వాలని జనవరి 1 నుండి నిరవధిక సమ్మె చేస్తున్నామని నేటికి ఆరవ రోజు సూర్యాపేట జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సి విల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు మేకల శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వాం ఇచ్చిన రేట్ల జీవోలు విడుదల చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి హమాలీ రేట్లు పెంచుటకు అంగీకరించి జి.ఓ. విడుదల చేసి ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి రేట్ల సవరణ చేస్తూ ప్రభుత్వం మరియు పౌరసరఫరాల శాఖ చిత్తశుద్ధితో హమాలీ కార్మికుల శ్రమను గుర్తించి హమాలీ రేట్లు పెంచటం జరుగుతుంది. గత ఒప్పందం ప్రకారం 2024 జనవరి 1 నుండి కొత్త రేట్ల ఒప్పందం తేదీ 2024 అక్టోబర్ నాలుగు నుండి అమలు జరగాల్సివున్నది. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఆ జీవోను విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని కార్మికుల ఓపిక నశించి పోతే జరిగే పరిణామాలకు మా బాధ్యత కాదని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించినారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలీ రేట్లు ఒక క్వింటాకు 26 నుండి రూ.35/లకు పెంచాలి. 350 కిలోల బెల్స్ బండల్కు ఒక్కటికి ఎగుమతి, దిగుమతికి రూ.200/లకు



పెంచాలి దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీటుకు రూ.800 నుండి రూ.1200లకు పెంచాలి. ఇయస్ ఐ సౌకర్యం కల్పించాలి అన్నారు. హమాలీ కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం తోపాటు బోనస్ రూ.6500 నుండి రూ.10,000/లకు పెంచి చెల్లించి రిటరైన హమాలీ కార్మికులకు ప్రావిడెంట్ ఫండ్ పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. హమాలీ కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా నియమించాలి. యూనిఫాం కుట్టుకూలి రూ.1300 నుండి 2 వేలకు పెంచాలి. గోడౌన్లలో కార్మికుల అవసరాన్ని బట్టి కార్మికులను నియమించుకునే అధికారం కల్పించాలి. కేంద్ర ప్రభుత్వం ప్రజా పంపిణీ పథకాన్ని సంపూర్ణంగా రద్దు చేసి ఎటిఎం/ఎటిఆర్లను పెట్టే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి. ఈ సమ్మెలో సివిల్ సప్లయిస్ హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు బొంకూరి శ్యాముసుందర్ ఎల్లయ్య పోలంపల్లి కొండలు గౌరీ నాయుడు జక్కుల మల్లయ్య సైదా టి శ్రీనివాస్ మీరా లక్ష్మణ్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలం

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని అ ఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి ఆరోపించారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహ రెడ్డి భవన్ లో జరిగిన ఐద్వాసూర్యాపేట జిల్లా వర్క్ షాప్ కు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి ప్రజలపై ధరలబారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని మూలంగా మహిళలు సరైన పోషక ఆహారా పదార్థాలు తీసుకోకపోవడంతో రక్తహీనతతో బాధపడుతున్నారని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 16 రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేయాలని కోరారు. పౌష్టిక ఆహారం లేకపోవడం మూలంగా పిల్లలలో ఎదుగుదల లోపం ఉందన్నారు. దేశంలో చిన్నారుల ఎదుగుదల రేటు35.5 శాతంగా ఉందన్నారు. ఐదు సంవత్సరాల వయసు ఉన్న పిల్లల్లో2.9 శాతం మంది మృత్యువాత పడుతున్నారని అన్నారు. ఆహార భద్రత చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో సంపద కొద్దిమంది చేతుల్లో కీ పోతుందని అన్నారు. మూడు పూటలు భోజనం తినని కుటుంబాలు దేశంలో లక్షలాదిగా ఉన్నాయన్నారు. అనేకమంది వ్యాపారస్తులు కృత్రిమ కొరత సృష్టిస్తూ బ్లాక్ మార్కెట్ కు సరుకులను తరలిస్తున్నారని వాటిని వెలికి తీసి పేదలందరికీ పంచాలని కోరారు. పాలకులు విద్య, వైద్యం ఉచితంగా ఇవ్వాలని కోరారు. దేశవ్యాప్తంగా




మహిళలపై, విద్యార్థులపై, యువతి లపై జరుగుతున్న హత్యలు అత్యాచారాలను అరికట్టడంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు గోరంగా వైఫల్యం చెందుతున్నాయని విమర్శించారు. అనేక చట్టాలు వచ్చినప్పటికీ మహిళలపై జరుగుతున్న దాడులు హింస తగ్గడం లేదని చట్టాలను సమర్థవంతంగా అమలు జరిగేలా చూడాలన్నారు. అనంతరం ఐద్వా కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కేంద్రంలో కుమ్మరి బజార్ లో మహిళలు ఎదుర్కొంటున్న అధిక ధరల భారంపై సర్వే నిర్వహించారు. ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకట చంద్ర అధ్యక్షతన జరిగిన ఈ వర్క్ షాప్ లో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి మద్దెల జ్యోతి , జిల్లా నాయకురాలు మేకన బోయిన సైదమ్మ, జూలకంటి విజయలక్ష్మి, అందం నారాయణమ్మ, ఇంద్రియాల త్రివేణి, సుందరి రమాదేవి, నెమ్మాది లక్ష్మి, తుమ్మజడ వెంకట కోటమ్మ, ములకలపల్లి ఝాన్సీ, ఆది మల్ల సునీత, పిండిగా నాగమణి, లక్ష్మి ,ఎల్లమ్మ, ప్రమీల, సరిత, ఆవుదొడ్డి భాగ్యమ్మ, ప్రవలిక, కొప్పుల రజిత తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటించాలి

ప్రభాతవార్త, నడిగూడెం(సూర్యాపేట)

భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్సై సాయి రామ్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా సోమవారం సాయంత్రం సూర్యాపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ.. రోడ్డు భద్రత నియమాలను సరిగా పాటించకపోవడం వల్లే తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. విద్యార్థి దశ చాలా కీలకమని ఆదశలోనే విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయిలకు ఎదగాలని ఉన్నత స్థాయిలకు ఎదిగినప్పుడే అందరూ గౌరవిస్తారని ఆ దిసాగా అడుగులు వేయాలని సూచించారు.. తల్లిదండ్రులకు, చదివిన పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మరియు అదేవిధంగా వాహన చోదుకులు



డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్లలో మాట్లాడకుండా డ్రైవింగ్ చేయాలని సూచించారు. చలికాలంలో మంచు అధికం కారణంగా ఓవర్‌టేక్ చేసేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీవి. విద్య సాగర్, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, చంప్లా , పి ఈ టి రేహమతుల్ల, హెల్త్ సూపర్వైజర్ జానీ పాషా మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులను ఆదుకొని న్యాయం చేయాలని తహసిల్దార్ కు రైతులు వినతి పత్రం అందజేత

నూతనకల్.. జనవరి 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని మాచినపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ( పిఏసిఎస్ సెంటర్)లో అధిక తూకాలు వేయడంతో పాటు, తూకం వేసిన ధాన్యానికి ఎలాంటి రసీదులు ఇవ్వకుండా రైతులను మోసం చేస్తున్నారని గ్రామానికి చెందిన కొంతమంది రైతులు మండల తహసిల్దార్ శ్రీనివాసరావుకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పనిచేసి పండించిన వరి ధాన్యాన్ని అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రానికి వస్తే కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ధాన్యాన్ని అధిక తూకం వేసి రైతులను మోసం చేస్తున్నారని, 40 కేజీల 700 తూకం వేయాల్సి ఉండగా, అధికంగా వేస్తున్నారని తెలిపారు...తహసిల్దార్ శ్రీనివాసరావు రైతులతో మాట్లాడుతూ ధాన్యాన్ని ఆరబెట్టాలని ఆరబెట్టిన ధాన్యాన్ని అధిక తూకం వేస్తే వారిపైన చర్యలు తీసుకుంటామని రైతులకు తెలిపారు రైతులు ధాన్యాన్ని ఆరపెట్టి మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు..ఈ కార్యక్రమంలో రైతులు మల్లయ్య బోర వెంకన్న,వీరగంగులు,గంగయ్య, కొమురయ్య, నరసయ్య, శ్రీను, మల్లయ్య తదితరులు ఉన్నారు.






# మన ఇసుక వాహనము వెబ్సైట్ ద్వారా ఇసుకను పొందాలి

నూతనకల్.. జనవరి 6 ప్రభాతవార్త..



...మన ఇసుక వాహనం వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసు కోవడం ద్వారానే ఇసుకను పొందాలని మం డల తహసిల్దార్ శ్రీనివాసరావు అన న్నారు.సోమవారం మండల పరిధిల లోని బిక్కమల్ల గ్రామంలో ఉన్న ఇసుక రీచ్ నుండి నమోదు చేసుకున్న ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలించుటకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు వారు తెలిపారు.మండల పరిధిలోని ప్రజలు స్థానిక నిర్మాణాలకు, ప్రభుత్వ అవసరాలకు, ఇసుక అవసరం ఉన్న వారందరూ మన ఇసుక వాహనము వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకొని కావలసిన ట్రిప్పులను నమోదు చేసుకొని నిర్ణీత రుసుమును చెల్లించి ఇసుకను పొందవచ్చని సూచించారు.సరియైన అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్లను వాల్టా చట్టం ప్రకారం సీజ్ చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

నాగారం జనవరి 06 ప్రభాతవార్త



లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు రథయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ అన్నారు. సోమవారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 7వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రం లోని బాబు జగ్జీవన్ రావు విగ్రహం నుండి ప్రారంభమయ్యే రథయాత్ర కార్యక్రమానికి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు లీడర్లు ప్రతి ఒక్కరూ ఒక డప్పు తో కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాకారుల కమిటీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ చిప్పలపల్లి మల్లేష్ నాగారం మండల అధ్యక్షులు వంగూరి నరేష్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వంగాల శేఖర్ కృష్ణ నాగరాజు సముద్ర తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులుగా అనిల్

నాగారం జనవరి 06 ప్రభాతవార్త



తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం యువజన విభాగం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులుగా నాగారం మండల పరిది .లోని పస్తాల గ్రామానికి చెందిన మొగలగాని అనిల్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గట్టు రామచంద్రరావు గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపూరి శ్రీకాంత్ గౌడ్ నియామక పత్రం అందజేశారు. తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా సుధాకర్ గౌడ్ ను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలమకంటి సోమయ్య గౌడ్ పులుసు హుస్సేన్ గౌడ్ లింగాల మహేష్ గౌడ్ రంగు నరేష్ గౌడ్ జిల్లా మధు గౌడ్ అనంతుల నగేష్ గౌడ్ లింగయ్య గౌడ్ అనిల్ గౌడ్ సంతోష్ గౌడ్ సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి బిసి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

*ఆలేరు జనవరి 6 ప్రభాతవార్త*

కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బిసి డిక్లరేషన్ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బిజెపి ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు ఎగ్గిడి సంపత్ అన్నారు. సోమవారం ఆలేరు పట్టణంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో గంగపుత్రులకు ఆక్వాకల్చర్ క్యాప్టివ్ సీడ్ నర్సరీలు గౌడ్ అన్నలకు ఈత చెట్ల పెంపకానికి మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు పద్మశాలీలకు భువనగిరిలో మెగా పవర్లూమ్ క్లస్టర్ రజకులకు రాష్ట్ర వ్యాప్తంగా ధోబి ఘాట్ల ఆధునికరణ కోసం పది కోట్ల మంగలి కుమ్మరి వడ్రంగి స్వర్ణకారులకు 90 తో సబ్సిడీతో టూల్ కిట్ పేద బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చేస్తామని డిక్లరేషన్ చేసిన ప్రభుత్వం నేటి వరకు కూడా అమలు చేయకుండా బీసీలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్న కాంగ్రెస్



ప్రభుత్వం హామీలు ఇచ్చిన అన్నిటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు వడ్డేమాన్ నరేందర్. కళ్లెంర రాజుగౌడ్. కిసాన్ మోర్చాజిల్లా అధికార ప్రతినిధి బందెలసుభాష్ బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతులశంకర్ బూత్ అధ్యక్షులు బైరి మహేందర్ గౌడ్,వెలగల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు రైతుకు మద్దతుగా చేపట్టే నిరసనకు భారీగా తరలిరావాలి

## బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య

*యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :*

రైతన్నకు మద్దతుగా నేడు యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించే నిరసన ర్యాలీ, రోడ్డుపై ధర్నా కార్యక్రమానికి మండలంలోని రైతులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలిరావాలని బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా కింద రూ. 15 వేలను రైతులకు అందజేస్తామని ఎన్నికల సమయంలో హామీనిచ్చి, నేడు మాటమార్చి కేవలం రూ.12 వేల ఇవ్వడంలో సవాలక్ష షరతులను పెట్టి జనవరి 26న రైతు భరోసా మోసానికి అధికారికంగా తెరలేపుతున్నదని మండిపడ్డారు. రైతుభరోసాపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీరు పట్ల రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని ఆయన మండిపడ్డారు. ఉద్యానవన రైతులు, ఉద్యోగులకు రైతు భరోసాను ఇవ్వడం పట్ల స్పష్టత లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ 420 హామీ పరిస్థితేంటని ప్రశ్నించారు. ఎవరిని మోసం చేసేందుకు




ఇన్ని హామీలిచ్చారో చెప్పాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టేక్కేందుకు మాత్రమే రైతుభరోసా నిర్ణయం తీసుకుందన్నారు. రైతు భరోసాపై స్పష్టమైన హామీనివ్వకుండా కాంగ్రెస్ నేతలను ఎక్కడిక్కడ అడ్డుకుంటామని ఆయన పిలుపునిచ్చారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మిట్ట వెంకటయ్య, పట్టణ సెక్రటరి జనరల్ పాపట్ల నరహరి, నాయకులు గుండ్లపల్లి వెంకటేశ్ గౌడ్, ఆరే శ్రీదర్ గౌడ్, కాంటేకర్ పవన్కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవెంకటేశ్వరునికి వైభవంగా పుష్పాభిషేకములు

*మేళ్లచెరువు జనవరి 6 ప్రభాతవార్త*

**స్థానిక శ్రీగోదా భూనీళ సమేత శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాల్లో భాగంగా అనేక రకాల పుష్పాలతో అభిషేకములు,**

22వ తిరుప్పావై పాశురపఠనములు, పారాయణములు, సహస్రనామ అర్చనలు, అమ్మవార్లకు అష్టోత్తర శతనామ కుంకుమార్చనలు, హారతులు, దైవనామ స్మరణ భజనలు, పల్లకీ సేవలు, గుడిసేవలు, వేదపఠనములు, మంగళ నీరాజన మంత్రపుష్పములు అనేక పూజా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక శ్రీ రామ మందిరంలో, శ్రీనగర్ కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి, భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో, రేవూరులో వేంచేసియున్న శ్రీరుక్మిణి, సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో, కందిబండలో వేంచేసియున్న శ్రీభూనీళ సమేత శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో, ప్రియానగర్‌లో వేంచేసియున్న శ్రీకోదండ రామాలయంలో, శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవ కార్యక్రమాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో కార్యనిర్వహణ అధికారులు గుజ్జుల కొండారెడ్డి, నాగెండ్ల శంభిరెడ్డి, ఆలయాల అర్చకులు నరగిరినాథుని రంగభట్టరాచ ారు ్యల ం, తరుణ్‌దత్, సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహన కృష్ణమాచారు ్యలు, కొంకపాక రాధాకృష్ణ మూర్తిశర్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర ్మ, నల్లాన్‌చ క్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచా ర్యులు, వేదాంతం వర ప్రసాద ాచార్యులు, తిరునగరు వెంకట కేశవాచ ార్యులు, శ్రీరామచంద్రమూర్తి, స్వర్ణ యాజి వెంకటనారాయణ, వామ దేవ శివాచార్య, బొర్రా రాజగ ోపాలం, మారేపల్లి పవన్‌కుమారాచార్యులుతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బాలికలంతా చదువుల్లో అగ్రస్థానంలో ఉండాలి

## - రాష్ట్ర మహిళ సమాఖ్య అధ్యక్షురాలు సృజన

*మేళ్లచెరువు జనవరి 6 ప్రభాతవార్త*

స్థానిక కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాలలో సోమవారం జరిగిన విద్యా సదస్సులో భారత జాతీయ మహిళ సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తేల సృ జన మాట్లాడుతూ బాలికలంతా చదువుల్లో అగ్రస్థానంలో ఉండాలని పిలుపునిచ్చారు. భారత తొలి ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే గురించి సుదీర్ఘంగా వి వరించారు. గ్రామస్థాయి నుంచి దేశ స్థాయి వరకు అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే విద్య, ఉద్యోగ, రాజకీయ, వ్యాపార అన్ని రంగాల్లో మహిళలు ముందు ండాలని, దేశ అభివృద్ధిలో మహిళల పాత్ర ప్రధానంగా ఉండాలని కోరారు. ఈ సదస్సులో ఉప్పతల కోటమ్మ, లక్ష్మి, ఉషతోపాటు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొ న్నారు.

# ఆక్సిడెంట్‌లో గాయపడిన కంపా రామారావుకు పరామర్శ

*హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 6 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణంలోని 2వ వార్డుకు చెందిన కంపా రామారావు ఇటీవల బైక్ ఆక్సిడెంట్ వల్ల చేతి గూడభాగంలో ఎముక విరిగి చికిత్స పొందుతున్న విషయంతెలుసుకొని హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు, 2వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ కోడి ఉపేందర్ లు సోమవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంలో వైద్యం అందిస్తున్న డాక్టర్లతో ఫోన్‌లో సంప్రదించి మంచి చికిత్స అందించాలని కోరారు. అలాగే చికిత్సకులయ్యే ్య మొత్తం బిల్లులో రాయితీ ఇవ్వాలని కోరారు. రామారావుకు వార్డ్ ఇంఛార్జ్ కోడి ఉపేందర్ రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికా ర్జున్ చేతుల మీదుగా బాదితుడికి అందించారు.






# వార్త నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

*తుర్కపల్లి, జనవరి 6 ప్రబాతవార్త*



తుర్కపల్లి మండల కేంద్రంలో వార్త జాతీయ దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తుర్కపల్లి మండల వార్త రిపోర్టర్ పెండెం రవి, చాగంటి మహేష్ ,కొత్త ప్రణయ్ రెడ్డి, బేతాళ హరిబాబు, తూడి అశోక్, గణేష్ పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకై బుల్లర్స్ ఏర్పాటు

*తుర్కపల్లి, జనవరి 6 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో ఉన్నటువంటి కెనాల్ వద్ద రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాల నివారణకై బుల్లర్స్ ను ఏర్పాటు చేసినట్లు ఎస్సై తక్యుద్దీన్ తెలిపారు. ఈ బుల్లర్స్ రాత్రి వేళలో రేడియం స్టిక్కర్స్ ఉండడం వల్ల వాహనదారులకు కనిపించడం జరుగుతుందని అన్నారు. వీటి ఏర్పాటు వల్ల వాహనాలు వేగాన్ని నియంత్రించుటతోపాటు వాహన ప్రమాదాల నివారణకు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి ట్రాఫిక్ ఆర్ఎస్ఐ రాజు, రోడ్డు సేఫ్టీ అథారిటీ సభ్యుడు సమ్మయ్య, ట్రాఫిక్ పోలీసులు నరేష్ కుమార్, అనిల్ కుమార్, సైదులు, అబ్దుల్ కలాం ,తుర్కపల్లి పోలీసులు పాల్గొన్నారు

# టి. ఎస్. యు. టి. ఎఫ్. క్యాలెండర్ ఆవిష్కరణ



*రాజాపేట, జనవరి 6 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజపేట మండల శాఖ ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ను సోమవారం మండల తహశీల్దార్ మల్యాల దామోదర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.నాగవేణి ల చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాపోలు మధుసూదన్ , జూల మహేందర్ , ఉపాధ్యక్షులు రామకృష్ణ , కోశాధికారి అఖిల్ , సీనియర్ నాయకులు లెనిన్ , మహిపాల్ రెడ్డి , జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జూకంటి కరుణాకర్ , మండల కార్యవర్గ సభ్యులు చింతకింది శ్రీనివాస్ , నరేష్ ,రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సంజీవరెడ్డి , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలపై రాజి లేని పోరాటం చేస్తున్న ఎస్ టి యు

## ఎంఈవో సైదా నాయక్

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 6, ప్రభాతవార్త :*

ఉపాధ్యాయుల సమస్యల సాధనకై ఎస్ టి యు రాజీలేని పోరాటం చేస్తుందని హుజూర్ నగర్ మండల విద్యాధికారి సైదా నాయక్ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ ఎస్టిస్పి క్యాంప్ హై స్కూల్ లో మండల నోడల్ అధికారి బి శ్రీనివాసరెడ్డి తో కలిసి ఉపాధ్యాయ సంఘం ఎస్టియు డైరీ, క్యాలెండర్లను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు ఎస్టియు చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఎస్ టి యు మండల అధ్యక్ష కార్యదర్శులు అత్తి వెంకటేశ్వర్లు,షేక్ మా భాష లు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయుల డి ఏ లు, సిపిఎస్ రద్దు తోపాటు సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం వెంటనే జీవోలు విడుదల చేయాలని అన్నారు. వేతన సవరణ సంఘాన్ని నియమించి రెండేళ్లు కావస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవటం




లేదని, వెంటనే ఉద్యోగ ఉపాధ్యా యులకు నూతన వేతన సవరణ ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు కెవి సత్య నారాయణ, ఆర్ శ్రీనివాసరావు, మండల నాయకులు పాలూరి అంజయ్య, మైసయ్య, పుల్లీ బేగం, అనూష, బిల్లా రామ నాథం, శ్రీనివాస్ కుమార్, జయ రామ్, కళింగ రెడ్డి, కె వెంకటేశ్వ రరావు, దేవిశెట్టి రవి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## రామాలయంలో వైభోపేతంగా పుష్ప యాగం

*హుజూర్ నగర్ టౌన్, జనవరి 6, ప్రభాతవార్త :*



హుజూర్ నగర్ పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాస ఉత్స వాల సందర్భంగా సోమవారం శ్రీ పుష్పయాగంను వైభోగంగా నిర్వహించారు. ధనువాస ఉత్స వాల్లో భాగంగా ప్రాతః క్నాలలో శ్రీ విష్ణు సహస్రం, గోదా, రామానుజ అష్టోత్తరాలు చేసి తిరుప్పావై ని మహిళలు శ్రావ్యంగా గానం చేశారు. సాయంత్రం రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వారిని, గోదాదేవిని, సీతా లక్ష్మణ సమేత రామచంద్ర స్వామి వారిని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో అధిష్టింప జేశారు. స్థానిక భక్తులైన అట్లూరి హరిబాబు, మంజుల దంపతులు వార్షికంగా శ్రీ పుష్పయాగాన్ని జరపడం ఆనవాయితీ లో భాగంగా నిర్వహించారు . మహిళలు వివిధ రకాల పూలతో దేవాలయం చుట్టూ ముమ్మారు పల్లకితో ప్రదక్షిణ గావించారు. దేవాలయంలో శ్రీలక్ష్మి సహస్రనామాలతో శ్రీ పుష్పయాగం కనుల పండుగగా జరిగింది. స్వామివారికి పూజ చేసిన పూలను తీసుకోవడానికి మహిళలు పెద్ద ఎత్తున పోటీపడ్డారు. దాతలను అర్చకులు శ్రీ స్వామి వారి శేష వస్త్రంతో సన్మానించడంతోపాటు ప్రసాదాన్ని భక్తులకు అందించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఈ.వో గుజ్జుల కొండారెడ్డి, అర్చకులు నరసింహా చార్యులు,మురళి కృష్ణమా చార్యులు, భాస్కరా చార్యులు, నరసింహా చార్యులు, జగన్నాథ చార్యులు, పొనుగు పాటి లక్ష్మి అశోక్, విజయలక్ష్మి, గుండా రమేష్, నందయ్య, కిరణ్ మొదలవారు పాల్గొన్నారు.

## నేడు తెలంగాణ మలిదశ ఉద్యమకారుల పాదయాత్ర

*గరిడేపల్లి, జనవరి 6, ప్రభాతవార్త :*



ఈనెల 7 తేదీ నుంచి 9వ తేదీ వరకు పాలకీడు మండలం జాన్ పహాడ్ నుంచి మలిదశ ఉద్యమకారులు చేపట్టనున్న పాదయాత్రకు సకల జనులు మద్దతు ఇవ్వాలని గరిడేపల్లి మండల బి ఆర్ ఎస్ నాయకులు కోరారు సోమవారం పాదయాత్రకు సంబంధించిన కరపత్రాలను వారు విడుదల చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను గుర్తించి వారి బాధలను అర్థం చేసుకొని కనీస అవసరాలను కల్పించాలని డిమాండ్ చేశారు ఎన్నికల ముందు మలిదశ ఉద్యమకారులకు అధికారంలోకొస్తే ఇల్లు నిర్మించి నెలకు 25 వేల రూపాయల పింఛన్ అందిస్తామని హామీ ఇచ్చినట్లు గుర్తు చేశారు. అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరారు మలిదశ ఉద్యమకారులకు కనీస అవసరాలైన కొడుగుడ్డు ఏర్పాటు చేసి వారికి ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వం హామీలను అమలు చేసేందుకు గాను ఈ పాదయాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాదయాత్రకు అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్ రెడ్డి, పిఏసిఎస్ మాజీ చైర్మన్ వీరం రెడ్డి శంబిరెడ్డి, మలిదశ ఉద్యమకారుడు రామ్ సైదులు, మాజీ సర్పంచులు కర్నాటి నాగిరెడ్డి, గాలి రామకృష్ణ, నూక పంగు ప్రసాద్, మాజీ ఎంపీటీసీలు కడప ఐసాక్, మేకల స్రవంతి శోభన్ బాబు, కుక్కునూరి గోవర్ధన్, మచ్చ హుస్సేన్, పరిగెల విజయ్, చెవ్వ అనిల్, వీరస్వామి, శ్రీను, రామ్ మధు , పార్థసారథి, రణ పంగు సైదులు, బచ్చలకూరి శ్రీను, ధరావత్ నారాయణ, నందిపాటి నరహరి తదితరులు పాల్గొన్నారు

## బాధితులకు చెక్కుల పంపిణీ

*గరిడేపల్లి, జనవరి 6, ప్రభాతవార్త :*



మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో ఇద్దరు బాధిత కుటుంబాలకు సోమవారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు చింతకాయల సైదులు చెక్కులను పంపిణీ చేశారు. గ్రామంలోని పోలంపల్లి ఆదెమ్మ, నిమ్మురబోయిన దుర్గ ఇటీవల అనారోగ్యానికి గురి కావడంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకున్నారు. బాధితులకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాలతో మంత్రి క్యాంప్ కార్యాలయంలో చెక్కులను అందజేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా పక్కన బాధితులు దుర్గకు 17,500, పోలంపల్లి ఆదెమ్మకు 55 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరు కాగా సంబంధిత చెక్కులను అందజేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో బాల్దురి అంజయ్య, ముత్తినేని సురేష్, ముత్తినేని సోమయ్య, కాటేపుల వెంకటేశ్వర్లు, గురుస్వామి, గుండు వెంకన్న, రేఖ వెంకట నరసయ్య, తవిడబోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

*నేరేడుచర్ల జనవరి 6 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలంముకుందాపురం 33/11 కేవీ సబ్ స్టేషన్ పరిధిలో ఈనెల 7 నమంగళవారం 11కేవీ సోమారం ఫీడర్ క్రింద 11 కేవీ ఇండస్ట్రియల్ ఫీడర్ పనులు జరుగుతున్నందున ఉదయం 1100 గంటల నుండి మధ్యాహ్నం 300 గంటల వరకు ముకుందాపురం సబ్ స్టేషన్ కింద సోమారం ఫీడర్ లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నందున వినియోగదారులు సహకరించాలని కోరారు.

## కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు

*హుజూర్ నగర్ రూరల్, జనవరి 06, ప్రభాతవార్త:*

హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని శ్రీఆదివరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాలస్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా సోమవారం సుప్రభాత సేవ, ఆరాధన, మంజలి ఉత్స వం , గోదా అమ్మవారికి పంచామృత అభిషేకములు ,అష్టోత్తర శతనామావళితదితర నిత్యపూజలు శాస్త్రోక్తంగా జరిపారు . అనంతరం స్వామి అమ్మ వార్లకు , ఆల్వార్లకు, మంగళాశాసనములు , ఆండాళ్అమ్మవారికి ఇరవై రెండో పాశురం విన్నవించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేసారు. పూజా కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ యరగాని గురవయ్య గౌడ్ , ధర్మకర్తలు, ఈవో ఎంపీ లక్ష్మణ్ రావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్ కుమారాచార్యులు, భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ వార్త

## విశేష అలంకరణలో దర్శనమిచ్చిన విశ్వేశ్వరుడు

*నేరేడుచర్ల జనవరి 6 ప్రభాతవార్త*



నేరేడుచర్లలోని అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో సోమవారం విశ్వేశ్వర స్వామి విశేష అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ పూజారి ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో వివిధ రకాల పూ లమాలలతో .పూలతో ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. విశ్వేశ్వరుడికి అత్యంత ప్రీతికరమైన సోమవారం నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు

## పశువుల అక్రమ రవాణా కేసు నమోదు

*గరిడేపల్లి జనవరి 6 ప్రభాతవార్త :*



మండల కేంద్రమైన గరిడేపల్లి శివారులో పునుగోడు క్రాస్ రోడ్డు వద్ద అక్రమంగా పశువులను రవాణా చేస్తున్న వాహనాలను సోమవారం ఎస్సై చలికంటి నరేష్ పట్టుకున్నారు సూర్యాపేట వైపు నుంచి గరిడేపల్లి కి వస్తున్న పశువుల వాహనాలను అనుమానంతో వాటిని ఆపి విచారించడంతో ఎలాంటి పత్రాలు లేకుండా పశువులను అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించి కేసు నమోదు చేసినట్లు ఎస్సై చలి కంటి నరేష్ తెలిపారు. పశువులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని పల్నాడు జిల్లా గురజాల సంతకు తరలిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమంగా పశువుల్ని తరలిస్తున్న వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## వాసవి వనిత క్లబ్బుల సభ్యత సేకరణ ప్రారంభం



*నేరేడుచర్ల జనవరి 6 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని వాసవి. వనిత క్లబ్బులు సోమవారం సభ్యత సేకరణ ను ప్రారంభించారు. స్థానిక అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో ఉగ్రదండి శివప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి సభ్యత సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ జోన్ చైర్మన్ కొత్త లక్ష్మణ్. వాసవి క్లబ్బు అధ్యక్షుడు ఈగ శ్రీనివాసరావు. ప్రధాన కార్యదర్శి ఏకే సుమంత్. కోశాధికారి నకిరేకంటి వంశీ. వనిత క్లబ్ అధ్యక్షురాలు కట్టమూరి విజయ. ప్రధాన కార్యదర్శి గరిణె జ్యోతి. కోశాధికారి చెరుకు కవిత. మాజీ అధ్యక్షులు గోళ్ళ సుధాకర్. కందిబండ శ్రీనివాసరావు. ఊటుకూరి నటరాజ్. గెల్లి లక్ష్మీనరసింహారావు. వాసవి క్లబ్ సభ్యులు పోలిశెట్టి వెంకటేశ్వర్లు. మాశెట్టి సైదయ్య. చందా కిషన్. వీరెల్లి వెంకటేశ్వర్లు, చెరుకు రాము. వనితా క్లబ్ మాజీ అధ్యక్షురాలు గెల్లి లక్ష్మీ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు

## పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే మంజూరు చేయాలి

**చౌటుప్పల్, జనవరి 6 (ప్రభాతవార్త)**

గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ చిన్నకొండూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు సోమవారం కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు ఆదిమూలం నందీశ్వర్ మాట్లాడుతూ గతంలో పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేసినా ఫలితం లేకుండా పోయిందని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలను వెంటనే మంజూరు చేయాలని, లేని పక్షంలో గ్రామాల్లో పారిశుద్ధ్య పనులను నిలిపివేయడం జరుగుతుందన్నారు.



ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మాండ్ర శ్రీను, గరిశె శంకర్, ప్రమీల, మారమ్మ, పరమేష్, రమేష్, కిష్టయ్య, అండాలు, సుగుణమ్మ తదితరులున్నారు.

## ధనుర్మాస శోభాయాత్రకు మంత్రి ఉత్తమ్‌కు ఆహ్వానం

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 6 (ప్రభాతవార్త)**



హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీవేణుగోపాలసీతారామచంద్రస్వామి దేవస్థానం ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8న నిర్వహించే శోభాయాత్ర కార్యక్రమానికి భారీ నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని సోమవారం హైదరాబాద్‌లో మంత్రి కార్యాలయంలో దేవస్థాన ఈవో, అర్చకులు కలిసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొని శోభాయాత్ర విజయవంతం చేయాలని భక్తులు, దేవాదాయశాఖ తరపున ఆయనను ఆహ్వానించారు. అనంతరం దేవాలయ అధికారులు, అర్చకులు కోదాడ ఎమ్మెల్యే ఎన్.ఉత్తమ్ పద్మావతిరెడ్డిని కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇరువురికి స్వామివారి శేష వస్త్రం, ప్రసాదాలు అంది చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవో కొండారెడ్డి,అర్చకులు నర్సింహాచార్యులు,ముడుంబై దామోదరాచార్యులు,వెంకట నర్సింహాచార్యులు పాల్గొన్నారు.

## కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కృషితోనే డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు నిధులు మంజూరు

**సంస్థాన్‌నారాయణపురం, జనవరి 6 (ప్రభాతవార్త)**

డిండి ప్రాజెక్టు పూర్తి చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయమని, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి కృషితోనే నేడు రాష్ట్ర ప్రభుత్వం డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు నిధులు కేటాయించిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు జక్కలి అయిలయ్య యాదవ్ అన్నారు. మహ్మదాబాద్ గ్రామంలో సోమవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ ప్రాంత రైతులకు, ఈ ప్రాంతంలో ఫ్లోరోసిస్‌ను శాశ్వతంగా రూపుమాపేందుకు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి ప్రత్యేక చొరవతో ముందుకు సాగుతున్నాడన్నాడని, డిండి ప్రాజెక్టుకు ఏదుల్లా ప్రాజెక్టు నుంచి నీటి తరలించేందుకు సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రివర్గం నిర్ణయించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. డిండి ఎత్తిపోతల ప్రాజెక్టులో భాగంగా నిర్మాణం చేసే చర్లగూడెం, కిష్టరాయిన్‌పల్లి ప్రాజెక్టులకు గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. నేడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదిలోనే



సహసోపేతమైన నిర్ణయం తీసుకుని రూ.1788.89 కోట్లు మంజూరు చేసి ఈ ప్రాంత ప్రజలకు ఫ్లోరోసిస్ నుంచి విముక్తి కల్పించనుందన్నారు. ఈ కార్యక్రమంలో కరంటోతు భిక్షపతి నాయక్, ముత్యాల విజయ్‌కుమార్, నల్లబోతు సురేష్, శ్రీరామ్ నాయక్, రామాసింగ్, గోపి, దంటిక ముత్యాలు, నెట్టు శ్రీకాంత్, మాదవ్ తదితరులున్నారు.

## ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

### - మద్యం తాగి వాహనాలు నడిపితే చర్యలు

### - సిఐ జి.చరమందరాజు

**హుజూర్‌నగర్‌టౌన్ జనవరి 6 (ప్రభాతవార్త)**

ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త వహించాలని హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో వివిధ గ్రామాలతోపాటు లోకల్‌లో ఆటోలు నడిపే డ్రైవర్లకు ఆయన ట్రాఫిక్ రూల్స్ విషయంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాటా్లడుతూ పట్టణంతోపాటు వివిధ గ్రామాలకు ఆటోలు నడిపే డ్రైవర్లందరు విధిగా లైసెన్స్, ఆటో ఆర్సీ కలిగి ఉండాలని తెలిపారు. ఆటోలకు, డ్రైవర్లకు లైసెన్స్‌లతోపాటు ఇనూ్స రెన్స్ సౌకర్యం కల్పించుకోవాలని తెలిపారు. ఆటోలో లౌడ్ స్పీకర్లు వాడవద్దని, డ్రగ్స్, ఇతర



మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఆటోలో ప్రయాణించే మహిళల పట్ల గౌరవాన్ని ప్రదర్శించాలని ఆదేశించారు. వాహనాలను ఇష్టం వచ్చినట్లు రోడ్లపై పార్కింగ్ చేస్తే కేసులునమోదు చేస్తామని హెచ్చరించారు. పోలీస్ శాఖతో సహకరించి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ఆటోలు నడిపి ఆర్థికంగా బాగుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ముత్తయ్య, ఏఎస్ఐలు బలరాంరెడ్డి,పోలీస్ సిబ్బంది నాగేశ్వరరావు,శ్రీనివాస్,పారావు ,ఉపేందర్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం దగా చేస్తుంది

**రామన్నపేట, జనవరి 6 (ప్రభాతవార్త)**



రైతుబంధు పథకం పేరిట ఇచ్చే పెట్టుబడి సాయం ఏటా ఎకరానికి 15000 ఇస్తామని ఆశ పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు 12000 ఇస్తామని రైతులను దగా చేస్తుందని టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోచబోయిన మల్లేశం ఆరోపించారు. సోమవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ రైతుల ఆశలను అడియాసలుగా చేసిందని రైతులు పండించిన పది రకాల పంటలకు, అలాగే రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ ఇస్తామని చెప్పి నేడు రైతులను నిలువునా మోసం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మోసపూరిత హామీలను అమలు చేసేదాకా పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు

## సమాధులు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్, ఏసీపీకి వినతి

**భువనగిరి రూరల్ జనవరి 6 (ప్రభాతవార్త)**

పట్టణంలోని 29వ వార్డు తాతానగర్ ముదిరాజ్,గంగపుత్ర కులస్థుల స్మశానవాటికలో ఆదివారం రాత్రి ముదిరాజ్ కులస్తుల సమాధులను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం నాయకులు సోమవారం కలెక్టర్, ఏసీపీలకు వినతి పత్రాలను సమర్పించారు.ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట నర్సింహ, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శాగంటి నర్సింహ, నాయకులు గుర్రాల మల్లేష్, గంగపుత్ర సంఘం నాయకులు నల్ల నర్సింగ్ రావులు మాట్లాడుతూ,.. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా స్మశానవాటిక వందల సంవత్సరాల నుండి చనిపోయిన వారిని అట్టి స్మశాన వాటికలో అంత్యక్రియలు, ఖననం చేస్తున్నామని చెప్పారు. పూర్వీకుల సమాధులు కూడా ఈ స్మశాన వాటికలో ఉన్నాయన్నారు. స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించుకొనుటకు మందాడి లక్ష్మారెడ్డి,తండ్రి పద్మారెడ్డి, వీరికి సంబంధించిన కొంత మంది వ్యక్తులతో కలిసి సుమారు 5060 సమాధులు కూల్చి వేశారని,ఆదివారం రాత్రి స్మశానంలో జేసిబి పని చేస్తూ కనబడగా పోలీసులకు సమాచారం ఇచ్చినట్లు చెప్పారు. పూర్తి విచారణ చేపట్టి సదరు స్మశాన వాటికను అక్రమంగా ఖబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్రాల శ్రీనివాస్, గుర్రాల దశరథ, ఏలూరు బిక్షపతి, జిన్న కృష్ణ, గుర్రాల కిష్టమ్మ, గుర్రాల శ్రీనివాస్, గుర్రాల శివ నాగేందర్, గుర్రాల నాగరాజు, లక్ష్మయ్య, శ్రీశైలం, వెంకటేష్ పాల్గొన్నారు.



## ఫిబ్రవరి మాసంలో రాష్ట్రస్థాయి క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు

**మోత్కూర్ జనవరి 6 (ప్రభాతవార్త)**

మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో రాష్ట్రస్థాయి క్రీడా సాంస్కృతిక ఉత్సవాలు నిర్వహించాలని అఖిలపక్షం ఆధ్వర్యంలో నిర్ణయించినట్లు అభ్యుదయ కళానిలయం వ్యవస్థాపక అధ్యక్షులు రెడ్ క్రాస్ సంస్థ జిల్లా చైర్మన్ డాక్టర్ జి లక్ష్మి నరసింహ రెడ్డి తెలిపారు సోమవారం అఖిలపక్షం నాయకులతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డాక్టర్ జి లక్ష్మీ నరసింహ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు గతంలో నిర్వహించిన పద్ధతిలోనే అందరి సహకారంతో పెద్ద ఎత్తున క్రీడా సాంస్కృతి కోత్సవాలు నిర్వహించాలని షీల్డు మెమెంటోలతోపాటు భారీ నగదుతో క్రీడాకారులకు ప్రోత్సాహం ఇవ్వాలని కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపిలను ఆహ్వానించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఎంఈఓ టి గోపాల్ రెడ్డి, స్థానికుడు అభినయ కళా సమితి వ్యవస్థాపకుడు, ప్రముఖ సినీ గేయ రచయిత అభినయ శ్రీనివాస్, అఖిలపక్షం నాయకులు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పై దామోదర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు బొల్లు యాదగిరి, బీఆరెస మండల అధ్యక్షుడు పొన్నబోయిన రమేష్, తెదేపా మండల అధ్యక్షుడు డి సత్యనారాయణ చారి, కాంగ్రెస్ నాయకులు ఏ అవిలి మల్లు, బయ్యని రాజు, ప్రజాభారతి సాహితీ సాంస్కృతిక సామాజిక సేవా సంస్థ అధ్యక్షుడు దేవినేని అరవిందరాయుడు, మాజీ అధ్యక్షుడు టి ఉప్పలయ్య, అభినయ కళా సమితి ప్రతినిధులు డి సతీష్ చారి, ఎండి జానీ, జన విజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షుడు ఎస్ భాస్కరాచారి, అభ్యుదయ కళానిలయం పూర్వ కార్యదర్శి ఎస్ఎన్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## దాసరి సోమయ్య మృతి కార్మిక లోకానికి తీరని లోటు

**మోత్కూర్ జనవరి 6 (ప్రభాతవార్త)**

తాపీ మేస్త్రి నుండి కార్మిక విభాగం నాయకుడిగా మాజీ మంత్రి ఉప్పునూతల పురుషోత్తం రెడ్డి అనుచరునిగా ఎదిగి తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన మాజీ ఉపసర్పంచ్ దాసరి సోమయ్య మృతి కార్మికులకు తీరనిలోటని టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు సోమవారం ఆయన మృతదేహానికి నివాళులర్పించి అనంతమైన మాట్లాడారు అంచెలంచెలుగా ఎదిగి ప్రజలు మనల్ని పొందిన దాసరి సోమయ్య తాపీ మేస్త్రి నుండి మోత్కూరు పట్టణం ఉపసర్పంచ్ గా రాణించి ప్రజలకు సేవ చేసిన వ్యక్తి అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పొన్నబోయిన రమేష్, జంగా శ్రీను, పురుగుల రమేష్, ధండ్ల కళ్యాణ్,నల్ల ప్రభాకర్, కనుకూ రాజు, ముదిరాజ్ సంఘం అధ్యక్ష కార్యదర్శులు మన్నే భీమయ్య, కోమటి మత్స్య గిరి, సి.పి.ఐ నాయకులు జంగా నర్సయ్య పుల్కరం మల్లేష్ తదితరులు దాసరి సోమయ్యకు నివాళులు అర్పించారు.



## మర్కుక్ ఆశ్రమం ఆధ్వర్యంలో రాజపేటలో భజన

### ప్రసాద దాతలు సందిల భాస్కర్ వాణి కుటంబ సభ్యులు

*రాజపేట, జనవరి 6 ప్రభాతవార్త*

మర్కుకు శ్రీ భావానంద స్వామి వారి ఆశ్రమం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ప్రత్యేక పూజలు జరిగాయి. గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శివరామకృష్ణ భజన మండలి వారిచే భజన శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూహికంగా అత్యంత భక్తి శ్రద్ధల తో నిర వ్యాహించారు. శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అను గ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా



ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. ప్రసాద దాతలు సంధిల రామచందర్ గౌడ్ కొడుకు కోడలు సందుల భాస్కర్ గౌడ్ వాణి దంపతులు, మనుమరాలు మనవడు సంజవి,భాగ్యారాం గౌడ్ కుటుంబ సభ్యులు అందజేశారు. వారికి ఆలయ పక్షాన ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు. మొదటగా వారి గోత్రనామాలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో సంధుల భాస్కర్ గౌడ్ ,బీర్రు శ్రీను, నంగునూరు రాజు, నల్ల శేఖర్, కునూరు భిక్షపతి, సంధిల సంజవి, సంధిల భాగ్యారాం గౌడ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ఠ మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదాలను అందజేశారు

## తైక్వాండో ఛాంపియన్షిప్ లో ఆలేరు విద్యార్థులకు బంగారు పథకాలు

*ఆలేరు, జనవరి 6 ప్రభాతవార్త*



జీడిమెట్ల సూరారం కాలనీలోని పారడైజ్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన ఒకటవ జాతీయస్థాయి కుంగ్ ఫూ కరాటే పైకాండో ఛాంపియనిప్లో ఆలేరు పట్టణానికి చెందిన విద్యార్థులు బంగారు పతకాలు సాధించారు స్పారింగ్ విభాగంలో చెక్క సంజయ్ అవంతిక గోల్డ్ మెడల్స్ సాధించారు కటాస్ విభాగంలో ఆదిత్య మనీ తేజ్ సాజన్ కుమార్ శ్రీనిధి సాయి గణేష్ బంగారు పతకాలు సాధించారు తమకు కుంగ్ ఫూ నేర్పించి బంగారు పతకాలు తెచ్చే విధంగా ప్రోత్సహించిన మాస్టర్ డి శ్రీను గ్రాండ్ మాస్టర్ శ్రీనివాస్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

## ఆడపిల్లలు సోషల్ మీడియా పై అవగాహన పెంచుకోవాలి

*గరిడేపల్లి, జనవరి 6, ప్రభాతవార్త*

:ఆడపిల్లలు ఇన్స్టా గ్రామ్, ఫేస్బుక్, మెస్సెంజర్ లాంటి సోషల్ మీడియా యాప్స్ వాడకం పట్ల అవగాహనతో ఉండాలని, అపరిచిత వ్యక్తుల నుంచి వచ్చే మెస్సెజ్ లు ఫ్రెండ్ రెక్వెస్ట్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలని గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ సూచించారు. సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి మోడల్ స్కూల్లో సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందంతో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఇటీవల బ్యాంక్ ల పేరుతో ఏపికే ఫైల్స్ వస్తున్నాయని, వాటిని ఇంస్టాల్ చేసుకోవద్దన్నారు. సంక్రాతి పండుగ ఆఫర్ ల పేరిట వచ్చే లింక్ లను ఓపెన్ చేయవద్దన్నారు. సైబర్ మోసగాళ్ళు మోసాలకు గురి కావద్దని, బ్యాంక్ ఖాతా, ఏటిఎం కార్డ్ ల వివరాలు, ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దని, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కా వద్దన్నారు. మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దని తెలిపారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని కోరారు.



ఆడపిల్లలు వ్యక్తిగత ఫోటోలను డిపి లుగా పెట్టుకోవద్దని చెప్పారు. అనంతరం పోలీసు కళాబృందం తో సాంస్క ృతిక, ఆటపాటలతో విద్యార్థిని విద్యార్థులకు, అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ నాగరాజు, హెడ్ కానిస్టేబుల్ వై. లక్ష్మీ నరసయ్య, కానిస్టేబుల్ నాగేశ్వరరావు, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, కృష్ణ, నాగార్జున, మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పార్థివదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

*తుర్కపల్లి, జనవరి 6 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం పెద్ద తండా కు చెందిన ధనావత్ సంతోష్ నాయక్ మరణించడంతో ఆయన కార్డవ దేహనికి ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేం దర్రెడ్డి పూలమాలవేసి నివాళుల ర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీలు ధనవత్ భాస్కర్ నాయక్, బద్దు నాయక్, గ్రామస్తులు పాల్గొన్నారు

## పంచాయతీరాజ్ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం కృషి

*హుజూర్ నగర్ రూరల్, జనవరి06, ప్రభాతవార్త:*

జిల్లా లోని పంచాయతీరాజ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కారం కోసం కృషి చేస్తున్నట్లు పంచాయితీరాజ్ మినిస్టీరియల్ సంఘ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు పి. శ్రీధర్ నాయుడు అన్నారు. సోమవారం హుజూర్ నగర్ లో జరిగిన కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా కోశాధికారి కె.యస్.నాగాంజనేయులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు . కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్లు గుయ్యని ప్రసాద్ , వరుణ్ కుమార్, ఆర్గనైజేషన్ సెక్రెటరీ లు పిచ్చయ్య, రామకృష్ణ, ఆర్. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ప్రశాంత వాతావరణం కల్పించాలి

### తుంగతుర్తి పోలీస్ స్టేషను తనిఖీ చేసిన డీఎస్పీ రవి

*తుంగతుర్తి, జనవరి 6, ప్రభాతవార్త*

వార్షిక తనిఖీల్లో భాగంగా తుంగతుర్తి మండల పోలీస్ స్టేషన్ ను సోమవారం డీఎస్పీ జి.రవి తనిఖీ చేశారు. ముందుగా సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్, ఎస్సై క్రాంతి కుమార్ డీఎస్పీకి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. అనంతరం స్టేషన్ ఆవరణలో డీఎస్పీ చేతుల మీదుగా ఒక మొక్కని నాటారు. స్టేషన్ సిబ్బంది ఏర్పాటు చేసిన డ్రిల్ ను స్వయంగా పరిశీలించారు. అనంతరం స్టేషన్ ఆవరణను, పరిసరాలను పరిశీలించి స్టేషన్ ఆవరణలో ఉన్న వాహనాలపై ఆరా తీశారు.రిసెప్షన్, సాంకేతిక నిపుణుల పనితీరు, ఉమెన్ హెల్ప్ డెస్క్, సిబ్బంది వేచి ఉండు గది, స్టోర్ రూమ్, రికార్డు రూమ్ లను పరిశీలించారు. తదుపరి స్టేషన్ లో నమోదైన కేసుల వివరాలను తెలుసుకొని వాటి ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీశారు. స్టేషన్ లో ఇప్పటివరకు నమోదైన సైబర్ క్రైమ్ బాధితుల వివరాలు, సీఈఐఆర్ ద్వారా తిరిగి అందించడం మొబైల్ ఫోన్ల వివరాలు,డ్రంక్ అండ్ డ్రైవ్, రికార్డుల నిర్వహణ, డయల్ హండ్రెడ్, తదితరాలపై సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ... ప్రతిరోజు గస్తీ నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. దొంగతనాల నివారణకు రాత్రి సమయాల్లో బీట్లు ఏర్పాటు చేసి నియంత్రించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారిస్తూ



సిబ్బందిని కేటాయించి వాటిని అరికట్టాలని సూచించారు. ప్రమాదాల నియంత్రణకు ఆకస్మిక తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ఉండాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, అసాంఘిక కార్యకలాపాలు చోటు చేసుకోకుండా ఖచ్చితమైన నిఘా వ్యవస్థను అభివృద్ధి చేసుకొని ఉండాలని సూచించారు. సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించినప్పుడు ఎలాంటి నేరాలు జరగకుండా, ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ భగవాన్, హెడ్ హెడ్ కానిస్టేబుల్స్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మండల వాసికి సావిత్రిబాయి పూలే అవార్డు

*నాగారం జనవరి 6 ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వ హించాలని నిర్ణయించి సావిత్రి బాయి పూలే జయంతిని ఉమెన్స్ టీచర్స్ డే గా ప్రకటించి ఉత్తమ సేవ చేసిన మహిళలను గుర్తించి అవా ర్డులో అం జేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రజాసేవ చేసిన నాగారం మండల పరిధిలోని మామి ిడిపల్లి గ్రామవాసి మొల గ్గపురి శ్రీలత ను సావిత్రి బాయి పూలే అవార్డుకు ఎంపిక చేశారు. హైదరాబాదులోని రవీంద్రభారతిలో అవార్డును అందుకున్నట్లు ఆమె తెలిపారు. మండల వాసికి అరుదైన అవార్డు దక్కడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



## రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసాను రైతులకు 15వేల రూపాయలు ఇవ్వాలి

*తుంగతుర్తి.జనవరి 6. ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీఎన్నికల ముందు ఇచ్చిన రైతు భరోసా హామీని తూచా తప్పకుండా అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు అన్నారు సోమవారం మండల కేంద్రంలోని బి ఎన్ భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతు భరోసా పథకం ఎకరానికి 15 వేల రూపాయలు అందిస్తామని చెప్పి ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చాక రైతు భరోసా ను గురించి 12 వేల రూపాయల ఇస్తామనడం ఎంత మాత్రం తగదని అన్నారు. ఇది ముమ్మాటికి రైతులను మోసం చేయడమేనని విమర్శించారు తక్షణమే పదిహేను వేల రూపాయల రైతు భరోసా అందించాలని లేనిపక్షంలో రైతుల తో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బుర్ర శ్రీను వాసు.నూతనకల్ మండల కార్యదర్శికందాల శంకర్ రెడ్డి.గడ్డం తదితరులు పాల్గొన్నారు

## రైతులను దగా చేసిన కాంగ్రెస్ రైతుల పక్షాన పోరాటాలకు పార్టీలకతీతంగా సిద్ధం కావాలి

*భువనగిరి రూరల్ జనవరి 6 ప్రభాతవార్త :*

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రతి రైతుకు రైతు భరోసా సాయం కింద ఎకరాకు రూ.15,000 ఇస్తామని హామీ ఇచ్చి, నేడు అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు 2 పంటలకు రైతులకు సహాయం అందించక పోగా ఇప్పుడు ఎకరాకు రూ.12,000 మాత్రమే ఇస్తామంటూ మాట మార్చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశానుసారం రైతులకు మద్దతుగా సోమవారం భువనగిరి పట్టణం లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ప్రతి రైతుకు ఎకరాకు 15 వేల రూపాయలు, కౌలు రైతులకు, రైతు కూలీలకు పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేశారు. లేనియడల రైతుల పక్షాన పోరాటం చేస్తామని, మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భువనగిరి పట్టణం లో బిఆర్ఎస్ పార్టీ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

*భువనగిరి, జనవరి 6 ప్రభాతవార్త :*

వివిధ ప్రాంతాల ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్ తో కలసి స్వీకరించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుంచి 48 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 35, జిల్లా పంచాయతీ శాఖ 6, హౌసింగ్ 3,మున్సిపాలిటీ, రోడ్లు, భవనాలు ఎక్సైజ్, పరిశ్రమలు ఒక్కొకటి చొప్పున వచ్చాయి.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 87 దరఖాస్తులు

## రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలిజిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



ప్రజావాణిలో వచ్చిన విన్నపాలను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ అధికారులను ఆదేశించారు సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అన్ని శాఖల జిల్లా అధికారులతో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 87 వినతులు స్వీకరించడం జరిగిందని, తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం చాలా ముఖ్యమని కలెక్టర్ పేర్కొన్నారు. మన మహోత్సవం 2025 కార్యక్రమానికి గాను జిల్లా వనమోత్సవ సమన్వయ కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాగల వర్షాకాలంలో శాఖల వారీగా ప్రభుత్వం నిర్దేశిత ప్రణాళికలు ఇచ్చిందని 202526 సం గాను 59 లక్షలు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని దీనిలో ముఖ్యంగా డిఆర్డిఏ 29 లక్షలు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ 15 లక్షల50 వేలు ,వ్యవసాయ శాఖకు నాలుగు లక్షలు ,ఇరిగేషన్ శాఖకు 2,50,000 మొత్తం 22 శాఖలకు గాను 59 లక్షల మొక్కలు నాటడానికి లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని శాఖల వారీగా వారి లక్ష్యాలను సాధించడానికి చర్యలు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇచ్చిన లక్షణాల ప్రకారం మొక్కలు నాటుట కొరకు శాఖల వారీగా ప్రాంతాలను స్థలాలను గుర్తించాలని అధికారులకు ఆదేశించారు. గతంలో నాటిన మొక్కలు సంరక్షించుకోవాలని కలెక్టర్ తెలిపారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రభుత్వ అధికారులు సిబ్బంది తప్ప హెల్మెట్ ,సీటు బెల్టును పెట్టుకోవాలని, ట్రాఫిక్ రూల్స్ ప్రతి ఒక్కరు పాటించాలని కలెక్టర్ కోరారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రత పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈనెల 9వ తారీఖున నిర్వహించే మోటార్ సైకిల్ ర్యాలీని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి తప్పకుండా పాల్గొనాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. సోమవారం నుండి కలెక్టరేట్ కార్యాలయ ఉద్యోగులందరూ తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనాలను మాత్రమే అనుమతించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా అధికారులు తమ వాహనంలో ప్రయాణించినప్పుడు తప్పక సీటు బెల్టు వినియోగించాలని అలాగే వాహనంలో వెనుక కూర్చున్న వారు కూడా సీటు బెల్టు ధరించాలని కలెక్టర్ సూచించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు ,డిఎఫ్ సతీష్ కుమార్, డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డి డబ్ల్యు ఓ నరసింహారావు, జిల్లా యస్ సి అభివృద్ధి అధికారి బిఎస్ లత. సిపిఓ ఎల్ కిషన్, డిఎం అండ్ హెచ్ ఓ కోటాచలం, వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి జగదీశ్ రెడ్డి ,డిటిడిఓ శంకర్, డిఇఓ అశోక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాస్ నాయక్, కలెక్టరేట్ ఏవో సుదర్శన్ రెడ్డి, పశుసంవర్ధక అధికారి డి శ్రీనివాసరావు, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వర శర్మ ,జిల్లా పౌరసరఫరాల అధికారి డి రాజేశ్వర్ ,డిపిఓ నారాయణరెడ్డి, పి ఆర్ ఈ ఈ కే మాధవి, డి డి ఐ ఈ ఓ భాను నాయక్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రంలో పాపిష్టి పాలనపై ప్రజా పాలన వచ్చింది

**ఎమ్మెల్యే మందుల సామిల్**

తుంగతుర్తి జనవరి 5 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలో పాపిష్టు పాలన పోయి ప్రజా పాలన వచ్చిందని తాను ఎమ్మెల్యేగా ఎన్నికై సంవత్సర కాలంలోనే 1300 కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశానని రానున్న నాలుగు సంవత్సరాల కాలంలో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తన వంతు కృషి చేస్తానని స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. సోమవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో 12 లక్షల నిధులతో నిర్మించనున్న అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు. తాను ఈ ప్రాంత బిడ్డనని ఈ ప్రాంతంపై పూర్తి అవగాహన ఉందన్నారు. అందుకే తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన సంవత్సర కాలంలో 1300 కోట్ల రూపాయలు నియోజకవర్గ అభివృద్ధికి ఖర్చు చేశానని అన్నారు. తాను అన్నారం గ్రామ అభివృద్ధికి 40 లక్షలు నిధులు కేటాయించానని రాబోయే సంవత్సర కాలంలో మరొక అరవై లక్షల నిధులు కేటాయించి కోటి రూపాయల నిధులతో గ్రామం అభివృద్ధి చెందడానికి తన వంతు కృషి చేశాననితిమ్మాపురం నుండి నూతనకల్ వరకు డబల్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. నూతనకల్ మండలం లోని గుడ్ల సింగారం బ్రిడ్జి నిర్మాణం కోసం 15 కోట్లు కేటాయించామని అదేవిధంగా తాటిపాముల బ్రిడ్జికి 22 కోట్లు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 100 పడకల ఆసుపత్రి మంజూరైన నిధులు విడుదల కాలేదని అందుకోసమే నిర్మాణ పనులు ఆగిపోయాయని తెలిపారు. తాను త్వరలో వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి నిధులు కేటాయించి భవన నిర్మాణ పనులు సత్వరమే పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. తుంగతుర్తి మండల కేంద్రంలో ఐటిఐ కళాశాల ఏర్పాటుకు ఇప్పటికే స్థల సేకరణ చేశామని త్వరలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఐటిఐ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. తిరుమలగిరిలో 300 కోట్ల నిధులతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేతిరెడ్డి ఆనకట్ట పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని అన్నారు ఈ కేతిరెడ్డి ఆనకట్ట నిర్మాణ పనులకు త్వరలో జిల్లా మంత్రులను కలిసి వివరించనున్నట్లు తెలిపారు దీనివల్ల 150 ఎకరాల కు సాగునీరు అందుతుందన్నారు. ఇప్పటివరకు నియోజకవర్గంలో రైతులకు 400 కోట్ల రూపాయలు రుణమాఫీ జరిగిందన్నారు. అర్హత గల ప్రతి రైతుకు సంవత్సరానికి ఎకరానికి 12,000 రూపాయలు రైతు భరోసా కింద మరియు భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇవ్వనున్నట్లు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు పార్టీ అభివృద్ధి కృషిచేసి ప్రతి గ్రామంలో ప్రతి కాంగ్రెస్ పార్టీ వార్డు మెంబర్ నుండి జెడ్పిటిసి మెంబర్ వరకు గెలిపించుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు అందుకోసం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తమ మధ్య ఉన్న విభేదాలను మరిచి ఐక్యతతో తమ తమ గ్రామాల్లో పార్టీకి నిలబడ్డ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఇ లింగ నాయక్ ఎంపీడీవో శేష్ కుమార్ సిడిపిఓ స్రవంతి. ఏఈ కళ్యాణ్. పంచాయతీ కార్యదర్శిరమేష్. మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ గుడిపాటి సైదులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న . కాంగ్రెస్ పార్టీ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ మండల పార్టీ అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్ నాయకులు. సామ అభిషేక్ రెడ్డి. సుంకరి జనార్ధన్. రేగటి రవి. రేగటి వెంకన్న. ఝాన్సీ రెడ్డి. కలకోట్ల మల్లేష్. మరగని వెంకటయ్య. గౌతమ్ రెడ్డి. గ్రామ శాఖ అధ్యక్షుడు కుంచాల ప్రవీణ్ కుమార్ రెడ్డి. మాజీ సర్పంచ్ అనూక్. నల్లు రామచంద్రారెడ్డి. కొమ్ము జోహార్. కొండరాజు. సృజన్ కుమార్. గుండె గాని మహేందర్. మంగళపల్లి నాగరాజు. తో పాటు అంగన్వాడీ టీచర్స్ యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు


# వార్త కథనానికి స్పందన

## పిహెచ్సికి డాక్టర్‌ను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ

మోతె,జనవరి6,(ప్రభాతవార్త):




మోతె మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు లేక రోగులు అవస్థలు పడుతూ ప్రైవేట్ హాస్పిటల్‌ను ఆశ్రయిస్తున్నారని ఈ నెల 5న వార్త జాతీయ దినపత్రికలో ప్రచురితమైన " డాక్టర్లురారు...వైద్యం చేయరు...." అనే శీర్షికకు జిల్లా అధికారులు స్పందించారు. ఈ మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి డాక్టర్‌ను కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.దీంతో మోతె మండలవాసులు ఆనందం వ్యక్తం చేస్తూ అధికారులకు, పత్రికాయాజమన్యానికి ఈ సందరభంగా కృతజ్ఞతలు తెలియజేశారు.


వార్త
05 Jan 2025 - Page 16
డాక్టర్లు రారు...వైద్యం చేయరు....
....డాక్టర్లు లేక......రోగుల అవస్థలు....
...పేద ప్రజలకు ప్రైవేట్ ఆసుపత్రులే దిక్కు....
...పట్టించుకోని జిల్లా అధికారులు

# మహిళలు స్వశక్తితో అర్థిక స్వావలనంబన దిశగా పయనించాలి

మిర్యాలగూడ, జనవరి 6 ప్రభాతవార్త




మహిళలు అత్మగౌరవంతో జీవించేందుకు స్వశక్తితో అర్థిక స్వావలంబన దిశగా పయనించాలని మిర్యాలగూడ ఎ మ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బి ఎల్అర్)అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళ అర్థిక అస్థిరత్వం కొరకు స్వయం ఉపాధి రంగాల్లో రాణించాలనే లక్ష్యంతో ఎన్ఎస్‌పి క్యాంపులోఏర్పాటు చేసిన ఇందిరా మహిళాశక్తి పథకంలో భాగంగా మెప్మా ద్వారా మంజూరు చేసిన వివిధ మహిళా శక్తి(దుర్గాదేవి) క్యాంటిన్‌ను సోమవారం మున్సిపల్ కమిషనర్ యూసుఫ్, కౌన్సిలర్ పందిరి అనితతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా మహిళాశక్తి పథకం ద్వారా మహిళా పారిశ్రామికవేత్తలను తయారు చేసే దిశలోవారికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, కౌన్సిలర్లు ముదిరెడ్డినర్సిరెడ్డి, నాగలక్ష్మి, సీనియర్ నాయకులు స్కైలాబ్‌నాయక్, చిలుకూరి బాలు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకిరామ్‌రెడ్డి, వ్యాపారవేత్త గుడిపాటి నవీన్, మెప్మా టిఎంసి బక్కయ్య, పంది కృష్ణ,బత్తుల కొండల్ తదితరులు పాల్గొన్నారు.

